1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | అక్టోబర్ 04. 2024 | www.navatelangana.com

## దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్ గల శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో గురువారం కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆలయ కమిటీ సభ్యులందరూ కూడా ఎంపీపీ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు, దుండిగళ్ల అశోక్, చందా ధనంజయ, బండార్ రాము, ఆర్యవైశ్య సంఘం నాయకులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడిని ఖండిస్తున్నాం

- సీనియర్ న్యాయవాది మహమ్మద్ రజియోద్దీన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



హైదరాబాదులో న్యాయవాది మొహమ్మద్ అబ్దుల్ ఖలీంపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నల్గొండ సీనియర్ న్యాయవాది మొహమ్మద్ రజిఉద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం హైదరాబాదులో పోలీసులు దాడి చేయడం వల్ల న్యాయవాది కలీం తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ఈ ఘటనలో కొంత మంది పోలీస్‌ల అహంకార స్వభావన్నీ బట్టబయలు చేస్తుందని పేర్కొన్నారు. పోలీస్‌లు సదరు న్యావాదీని వీధి గూండాల్లగా గాయపరిచి ఈడ్చుకుంటూ తీసుకువెళ్లిన సంఘటన ఆశ్చర్యానికి గురిచేసిందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కోడ్ ని ఫాలో అయ్యేలా చర్యలు తీసుకోవాలని, చట్ట పరోధి లో కార్య నిర్వహణ చేయాలని, పోలీసు ఉన్నతాధికారులు విషయాన్ని తీవ్రంగా పరిగనం లో తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం త్వరతరగతిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు ప్రవేశ పెట్టాలని కోరారు.

# పకడ్బందీగా కుటుంబ డిజిటల్ కార్డు సర్వే

- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- ఉమ్మడి జిల్లాలో డిజిటల్ సర్వే ప్రారంభం

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే నల్లగొండ ఉమ్మడి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గంలో ఒక మున్సిపాలిటీ గ్రామీణ ప్రాంతాల్లో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి గురువారం డిజిటల్ సర్వేను అధికారులు ప్రారంభించారు. ప్రతి నియోజకవర్గంలోఒక గ్రామం, మున్సిపల్ వార్డు ఎంపిక చేసుకుని నియోజకవర్గానికి ఐదు సర్వే టీంలు ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించారు. ఉమ్మడి జిల్లాలో. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నకిరేకల్, కట్టంగూర్ మండలం రామచంద్రపురం, చండూర్, సూర్యాపేట, మద్దిరాల, పెన్‌పహాడ్, గ్రామాల్లో డిజిటల్ సర్వే నిర్వహించారు.ఈ సర్వేను. నల్లగొండ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి కట్టంగూరు మండలం రామచంద్రపరం గ్రామంలో పరిశీలించారు.



**కట్టంగూర్** : రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ప్రారంభించిన కుటుంబ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. సర్వే బృందాలకు ఇచ్చిన డేటాను ఆయన పరిశీలించి డేటాలో ఉన్న అన్ని కాలమ్స్‌ను నింపాలని, ముఖ్యంగా వయస్సు విషయంలో ఆధార్ కార్డు ఆధారంగా ఇప్పటి వయస్సును రాయాలని బృందాలకు సూచించారు. కుటుంబ సభ్యులు కోరినప్పుడు మాత్రమే వేరువేరుగా వివరాలు నింపాలని సూచించారు. కాగా రామచంద్రపురంలో 217 కుటుంబాలు ఉండగా, 2 సర్వే బృందాలను ఏర్పాటు చేశామని, ఒక బృందానికి తహసిల్దార్, మరో బృందానికి ఎంపీడీవోలు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. సర్వే వివరాలన్నింటినీ పకడ్బదీగా పొందుపరచాలని ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. అంతకుముందు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి, ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీ, తదితర అంశాలపై తహసిల్దార్, సిబ్బందితో సమీక్షించారు. సంవత్సరానికి మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ధరణిలో మొత్తం 850 దరఖాస్తులు పెండింగ్లో ఉండగా, ఇప్పటివరకు 800 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, తహసిల్దార్ ప్రసాద్ కలెక్టర్‌కు వివరించారు. ఆయన వెంటజిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞానేశ్వర్, ఇన్చార్జి ఎం పి ఓ చింతమల్ల చలపతి, ఆర్ ఐ కుమార్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

**చండూరు:** తెలంగాణ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతిష్టాత్మక చేపడుతున్న పథకము ప్రతి ఇంటికి ఒక కొత్త ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సహకరించాలని చండూర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం మూడో వార్డు ఇంటింటికి తిరుగుతూలో డిజిటల్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్ పర్సన్ దోటి వెంకటేష్ యాదవ్, చండూరు ఎంపీడీవో మాధవరెడ్డి, మున్సిపల్ కమీషనర్ మున్వర్ ఆలీ, గట్టుప్పల్ తహశిల్దార్ రాములు, , రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**నకిరేకల్:** డిజిటల్ సర్వేకు ప్రజలు సహకరించాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్ కోరారు. గురువారం నకిరేకల్ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో డిజిటల్ సర్వేను నిర్వహించారు. ఈ సర్వేను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆధార్ కార్డు మాదిరిగా డిజిటల్ కార్డు అందజేసేందుకు సర్వే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సర్వే మున్సిపాలిటీలో ఒక వార్డును, నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఆమె వెంట జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య ఉన్నారు.

## నల్లగొండ వరకు డబుల్ రోడ్డు నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్



మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామం నుండి జిల్లా కేంద్రమైన నల్లగొండకు డబుల్ రోడ్డు నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇస్మాయిల్‌పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని, అధికారంలో ఉన్నవారు అవినీతికి పాల్పడి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను విస్మరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామంలో సీపీఐ(ఎం) ప్రజా ప్రతినిధులు ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందని ప్రస్తుత నాయకులు గ్రామాన్ని పట్టించుకోవడం లేదన్నారు. గ్రామం నుండి నుంచి చెరువుగట్టు వరకు తారు రోడ్డు నిర్మించాలని, కమ్మ గూడెం దాసరి గూడెం గ్రామాలకు ఫార్మేషన్ రోడ్డు నిర్మించాలని కోరారు. అంతకుముందు కామ్రేడ్ చిలుకూరి నర్సింహానగర్ అమరవీరుల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. కమ్యూనిస్టు పార్టీకి ఆకర్శితులై పలువురు పార్టీలో చేరారు. సమావేశంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులుమండల కమిటీ సభ్యులు మాద సైదులు, యస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యన్నమల్ల ప్రవీణ్ కుమర్, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పెంజర్ల కృష్ణ, మాద శ్రీను, బొడ్డుపల్లి నర్సింహా,చిలుకూరి సైదులు,జాల అంజనేయులు, మేడబోయిన శేఖర్,యన్నమల్ల నర్సింహా, చిలుకూరి జ్యోతి, కిరణ్, రాములు, మాద సిద్ధార్థ పాల్గొన్నారు.

## మూసీ సుందరీకరణ పేరుతో..
## పేదల బతుకులను బజారుపాలు చేయొద్దు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-మునుగోడు



మూసీ సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల బతుకులను బజారుపాలు చేయొద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వేముల లింగస్వామి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూసి సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పేద, మధ్యతరగతి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయని మూసీ రివర్ బెడ్ ప్రాంతంలో ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న ప్రజలపై పోలీసులు అధికారులు దౌర్జన్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బుల్ డోజర్లు వచ్చి ఇండ్లు ఎప్పుడు కూలగొడతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం హడావుడిగా నిర్ణయాలు తీసుకునే ముందు అఖిలపక్ష పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల మేధావులతో చర్చించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని పర్యాటక కేంద్రంగా మార్చినంత మాత్రాన ప్రభుత్వ ప్రయోజనాలు నెరవేరవని పైగా సాధారణ ప్రజలకు ఆవాసాలకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ ప్రధాన సమస్య కాలుష్యమని మందులు రసాయన పరిశ్రమలకు సంబంధించిన వ్యర్థాలు మురుకి నీరు మూసిలో కలవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని ఫలితంగా మూసి పరిసరాల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఉప్పల్ నుండి సూర్యాపేట వరకు కలుషిత మూసి జలాల వలన వ్యవసాయ ఉత్పత్తులు పాలు చేపలు ఉపయోగించిన ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయన్నారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల వీధిన పడుతున్న మూసీ నిర్వాసితులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందని మూసీ సుందరీకరణ పేరుతో పేదలను నగరం బయటికి పంపి బడా కార్పొరేట్ సంస్థలకు షాపింగ్ మాల్స్ గార్డెన్స్ స్టార్ హెూటల్ యజమానులకు ప్రభుత్వ భూములు కట్టబెట్టే ప్రయత్నం మానుకోవాలని పేదలకు వెంటనే పునరావాసం కల్పించాలని, డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదల ఇళ్లను తొలగిస్తారని తెలియడంతో కొంతమంది ఆత్మహత్య చేసుకున్నారని మరి కొంతమంది గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని బాధిత కుటుంబాలను నష్ట పరిహారం ఇవ్వాలని ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని వారిపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, యాసరాణి శ్రీను, సాగర్ల మల్లేశం, శివర్ల వీరమల్లు, వడ్లమూడి హన్మయ్య, యాట యాదయ్య ,కొంక రాజయ్య, బోల్ల ఎట్టయ్య, ఒంటెపాక అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి రోడ్డు.. నిరుపేదలకు ఇండ్లు

- కృష్ణా జలాలతో చెరువులను నింపి ప్రజల రుణం తీర్చుకుంటా
- రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన మటన్ మార్కెట్ ప్రారంభం
- రూ.1.05 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

ప్రతి గ్రామానికి, మున్సిపల్ వార్డులకు రోడ్లు, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడం, చెరువులను కృష్ణా జలాలతో నింపడమే తన ధ్యేయమని, అప్పుడే ప్రజల రుణం తీర్చుకున్నట్లని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రకాశం బజార్లో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన మటన్ మార్కెట్ ప్రారంభించారు. కోటీ 5 లక్షల వ్యయంతో చంద్రగిరి విల్లా నుండి నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ,ఏఆర్ నగర్లో మస్రంపల్లి రోడ్డు నుండి ఏఆర్ నగర్ వరకు 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో 500 కోట్ల రూపాయలతో చేపట్టిన రహదారి, మురికి కాలువల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 6 కోట్ల రూపాయల వ్యయంతో తాళ్లాయిగూడెం పిట్లంపల్లి వరకు సిసి రోడ్డు నిర్మించేందుకు టెండర్లు పిలిచామని ,నెల రోజుల్లో పనులు మొదలు పెడతామని తెలిపారు. చంద్రగిరి విల్లాలో తాగునీటి సమస్యను తీరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. 400 కోట్ల రూపాయలతో తాగునీటి సమస్య పరిష్కారం. నల్గొండ పట్టణంలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకున్నామని ఇందుకు 400 కోట్ల రూపాయలతో పట్టణంలో 11 లక్షల తాగునీటి సామర్థ్యం ఉన్న 15 తాగునీటి ట్యాంకులను నిర్మిస్తున్నామని, దీంతో ప్రతి ఇంటికి తాగునీరు వస్తుందని చెప్పారు. బ్రాహ్మణ వెల్లెముల, ఎస్ఎల్ బిసీలు పూర్తయితే జిల్లాలోని చెరువులను కృష్ణా నీటితో నింపవచ్చని, ఇందులో భాగంగానే బ్రాహ్మణ వెల్లెముల ద్వారా నింపేందుకు నిధులు సైతం విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ పక్కన 25 కోట్ల రూపాయల వ్యయంతో హరిత హెూటల్ ను టూరిజం శాఖ ద్వారా నిర్మించనున్నట్లు తెలిపారు.

### గోల్డ్ షాపుల వివాదాన్ని 15 రోజుల్లో పరిష్కరిస్తా

ప్రకాశం బజార్లో కొన్ని సంవత్సరాలుగా వివాదంలో ఉన్న గోల్డ్ షాపుల వివాదాన్ని 15 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా కోటి రూపాయల వ్యయంతో ప్రకాశం బజార్లో మటన్ మార్కెట్ ను నిర్మించడం జరిగిందన్నారు. స్లాటర్ హౌస్ నిర్మాణానికి వెంటనే స్థలాన్ని గుర్తించాలని, ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని ఆదేశించారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టు గూడా హైస్కూల్‌ను 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామని, దీన్ని డిసెంబర్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదలందరికీ ఇండ్లు ఇచ్చేందుకు 50 ఎకరాల స్థలాన్ని చూడడం జరిగిందని, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని, జిల్లాలో గ్రామానికి



రహదారితో పాటు, మున్సిపల్ పట్టణాలలో అన్ని వార్డులకు రోడ్లు, ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇవ్వడం, చెరువులను కృష్ణ జలాలతో నింపి ప్రజల రుణం తీర్చుకుంటానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

### ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ

మంత్రి మాన్యం చెలక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అంతేకాక జైలుఖానా చౌరస్తాను పరిశీలించి, జంక్షన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని, జంక్షన్ విస్తరణతో పాటు, జంక్షన్ ను అందంగా తీర్చిదిద్దాలని ,అంతేకాక యాక్సిడెంట్లు కాకుండా నిరోధించేందుకు జైలు కాంపౌండ్. వాల్ ను కొద్దీ భాగం తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఆయా వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

## రైతు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-కేతపల్లి



రైతుల రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. గురువారం కేతేపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీపై ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు అమలు గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. 6 హామీలు ప్రమాణ స్వీకారం చేసిన రోజునే అమలు చేస్తానని మాట ఇచ్చి మోసం చేశారు అని చెప్పారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే డిసెంబర్ 9వ తారీఖున 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశారు అని పేర్కొన్నారు.ఇప్పటివరకు 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదు అని చెప్పారు.కొత్తగా రైతులకు కొంతమందికి మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని రైతులని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అని అన్నారు.ఎన్నికలకు ముందు రైతు బంధుకు బదులుగా రైతు భరోసా పదివేల నుండి ప్రతి ఎకరానికి 15000 ఇస్తానని రైతులకు మాయమాటలు చెప్పి ఇప్పటివరకు ఎటువంటి రైతు భరోసా ఇవ్వలేదు అని పేర్కొన్నారు.రైతు రుణమాఫీ, రైతు భరోసా దసరా పండుగ లోపు ఎటువంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రైతు రుణమాఫీ, రైతు భరోసా వారి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రివర్యులు కేటీఆర్ పై కొండా సురేఖ అసత్య ప్రచారాలు చేస్తూ సాటి మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేయటం సరి కాదన్నారు.కొండా సురేఖ మహిళల పట్ల ఎటువంటి గౌరవం లేకుండా తను ఒక మహిళను అని మర్చిపోయి నోటికి వచ్చినట్టుగా మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు అని చెప్పారు.సినిమా నటి సమంత పై కొండ సురేఖ చేసిన తప్పుడు వ్యాక్యలను ఖండిస్తు కొండ సురేఖ బహిరంగంగా గౌరవ మాజీ మంత్రి కేటీఆర్ గారికి మరియు నటి సమంతకు క్షమాపనలు చెప్పాలన్నారు అని అన్నారు. అంతే కాకుండా రాష్ట్ర గవర్నర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని వారిని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి మాజీ సర్పంచులు బడుగుల శ్రీనివాస్ యాదవ్ కట్ట శవణ్ కుమార్ పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పలువురు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా బయటి ధాన్యాన్ని కొనుగోలు చేయకూదు

- సన్నధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- డీఎస్ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వానాకాలం ధాన్యం కొనుగోలులో భాగంగా ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా బయటి ప్రాంతాల ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుండి నల్గొండ జిల్లాకు ధాన్యం రావడానికి వీల్లేదని అన్నారు. 2024-25 వానకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తీసుకోవాల్సిన చర్యలపై గురువారం అయిన ఉదయాదిత్య భవన్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం సన్నధాన్యాన్ని ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నదని, అందువల్ల ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ఆయా శాఖల అధికారులు ధాన్యం కొనుగోలులో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కలిపి కొనకూడదని, సన్న ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ, ఇతర రాష్ట్రాల నుండి, ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి జాగ్రత్తగా ధాన్యం కొనుగోలు చేయాలని, బయటి ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, అంతేకాకుండా జిల్లా సరిహద్దులైన వాడపల్లి, నాగార్జునసాగర్‌లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలుకై ప్రత్యేకించి డిఎస్ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని , ఏదైనా సమస్యలకు సంబంధించి 9963407064 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు. అలాగే రాష్ట్రస్థాయిలో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన కంట్రోల్ రూమ్ వివరాలను ఆయన తెలియజేస్తూ 1967 లేదా 1800-425-00333 నంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్-ఏ ధాన్యానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 మద్దతు ధర ప్రకటించిందని, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్‌ను అదనంగా ఇస్తున్నదని, రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు తర్వాత ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, మిల్లర్లు సైతం సన్నధాన్యాన్ని ప్రత్యేకంగా మిల్లింగు చేయాలని, అలాగే సన్నధాన్యంలో వెరైటీల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక లారీని అనుసంధానం చేయాలని, అవసరమైతే మరిన్ని లారీలు పంపించే విధంగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎట్టి పరిస్థితిలో ఉప కేంద్రాలను ప్రారంభించవద్దని అదేశించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, ఎఫ్సీఐ అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## సంక్షిప్త వార్తలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**క్లాక్‌టవర్:** నల్గొండ జిల్లా పరిధిలో ఈ నెల 14 వరకు కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డీజేలతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎమిటింగ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం విధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై ప్రభావాలు పడుతున్న కారణంగా నిషేధించడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదిక శబ్దం కలిగించే డిజే లను వినియోగించ రాదని అన్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**చిట్యాల:** చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా బంగారు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం కమిటీ చైర్మెన్ మారగోని ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో గణపతి పూజ కలశస్థాపనతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి హాజరయ్యారు. పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో జరిగాయి. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, మాజీ మార్కెట్ చైర్మెన్ జడల ఆది మల్లయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు పందిరి గీత, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, పాటి మాధవరెడ్డి, రుద్రవరం పద్మ యాదయ్య, బొర్రా రెడ్డి, ఏర్పుల పరమేష్, సిల్వేరు శేఖర్, గోధుమగడ్డ జలంధర్ రెడ్డి, గంజి వెంకటేశం, మారగోని రమేష్, ఏళ్ల బయన్న, ఏళ్ల చంద్రశేఖర్, శివకోటి యాదగిరి, ఆగు అశోక్, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**కట్టంగూర్:** తెలంగాణ గౌడ ఉద్యోగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి దేవస్థానం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగ ఐక్యవేదిక నాయకులు సోమగాని శంకర్ గౌడ్, యర్కల సత్తయ్య, కానుగు వెంకటేశం, యర్కల శ్రీనివాస్, అయితగోని రాములు, గౌడ సంఘం నాయకులు కొంపెల్లి యాదయ్య నిమ్మల సత్యనారాయణ,చెనగోని శ్రీనివాస్, పోగుల నగేష్ తదితరులున్నారు.

**మిర్యాలగూడ రూరల్ :** మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు, 24వ వార్షికోత్సవం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయనిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు గాయం ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రైతులు పాడిపంటలతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో యాద్గార్‌పల్లి మాజీ ఎంపీటీసీ గాయం రజిత, కర్నాకర్‌రెడ్డి, గుంటి శ్రీను, గోపి, సాయి, దీపు, సిద్దు, రామచంద్ర, రాజశేఖర్‌రెడ్డి, సురేష్, దేవి, వరప్రసాద్, రేణుక, రాంరెడ్డి,మణెమ్మ, రమేష్‌రెడ్డి, కాశిరాం, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

**శాలిగౌరారం :** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన మామిడి సైదులు బహుజన సమాజ్ పార్టీ నలగొండ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా అధ్యక్షులుగా నియామకం అయ్యారు. ఇంటర్మీడియట్ దశలో ఎస్ఎఫ్ఐ లో పనిచేస్తూ విద్యార్థి సమస్యలపై ఉద్యమిస్తూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని తనదైన మార్కుని చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్సిరాం కోరుకున్న రాజ్యాన్ని నిర్మించడం కోసమే ప్రభాకర్ ఆధ్వర్యంలో బి ఎస్ పి లో చేరానని, నన్ను నమ్మి అధ్యక్షులుగా నియమించినందుకు ప్రభాకర్ కి, బీ ఎస్ పి అది నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.

## బీఆర్ఎస్ బీమా.. కార్యకర్తలకు ధీమా

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసానిస్తుందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు.మండలంలోని చెంచువానితండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సావిటి బాలు కొన్ని రోజుల కింద రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాలుకు బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ సమూహ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును మాజీఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గురువారం మృతుని భార్య సావిటి చిన్న ఈదమ్మకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి నేనున్నానంటూ కేసీఆర్ భరోసాగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు.దీని వల్ల ఆ కుటుంబాలకు ఎంతో కొంత పార్టీ ద్వారా ఆర్థికసాయం అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, పగడాల పెద్దిరాజు, కార్తీక్, రమేష్‌నాయక్, పాండునాయక్, వీరబోయిన మల్లికార్జున్, మేకపోతులచంద్రయ్య, మొగిలయ్య, బుర్రిశ్రీను, ఇద్ది రాములు, మోహన్, చందర్, బాను రాథోడ్, మంద శ్రీను, కాశయ్య, రామకృష్ణ, నర్సింగ్ శ్రీను, జనార్ధన్, రావులశ్రీను, బుర్రి రామయ్య పాల్గొన్నారు.

## నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా రజిత

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తొమ్మిదో వార్డు కౌన్సిలర్ చెవుగొని రజిత శ్రీనివాస్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్మెన్ ఎన్నిక కోసం గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఒకటో వార్డు కౌన్సిలర్ కందాల భిక్షం రెడ్డి 9వ వార్డు కౌన్సిలర్ చెవుగొని రజితను చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా 16వ వార్డు కౌన్సిలర్ ఘర్షకోటి సైదులు బలపరిచారు. పోటీలో ఎవరు లేకపోవడంతో చెవుగోని రజిత చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి ప్రకటించి నియామక పత్రం అందజేశారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డి. బాలయ్య, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా: మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

నకిరేకల్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుగొని రజిత పేర్కొన్నారు గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు తన ఎన్నికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం కృతజ్ఞతలు తెలిపారు. రజిత ఎన్నిక పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## దేవాలయ చైర్మెన్, కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-నూతనకల్



మండల కేంద్రంలోని శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మెన్‌గా చురకంటి చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు పెల్లి అంజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం వైస్ చైర్మన్‌గా బత్తిని లక్ష్మయ్య, కోశాధికారిగా కొమరెల్లి విట్టల్ రెడ్డి, కార్యదర్శులు జక్కుల ఉప్పలయ్య, ఉప్పుల రాజలింగంతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి కమిటీ సభ్యులు యాసముత్తారెడ్డి కాప రవికుమార్ భూరెడ్డి సంజీవరెడ్డి అనంతుల వెంకన్న ఇమ్మారెడ్డి లింగారెడ్డి బండపల్లి సాగర్ యాస శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

## సాగర్ సిమెంట్ సహకారంతో వాటర్ ప్లాంట్

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని గుండ్లపల్లిలో సాగర్ సిమెంట్స్ వారి సహకారంతో రెండు లక్షల విలువ చేసే వాటర్ ప్లాంట్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధి తూడి వెంకటరెడ్డి మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధుల ద్వారా వాటర్ ప్లాంట్ అందించడం జరిగింది అన్నారు. పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గ్రామంలో తాగునీటికి వాటర్ ప్లాంట్ కావాలని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కోరడంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండా బ్రహ్మ రెడ్డి పాల్గొన్నారు.

# జమిలీ ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్యానికి విఘాతం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల




జమిలీ ఎన్నికల ద్వారా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలుగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోరంట్ల గ్రామంలో గ్రామశాఖ కార్యదర్శి దీకొండ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) శాఖ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. వైవిధ్యమైన భారత దేశంలో జమిలీ ఎన్నికల ద్వారా రాజ్యాంగ ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే శక్తులను అణిచివేస్తూ అభ్యుదయవాదులు, మేధావుల పైన దాడులకు పాల్పడుతుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల ఆధారమైన భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా పరిపాలన కొనసాగించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రాల ప్రయోజనాలను పట్టించుకోకుండా ఒకే దేశం ఒకే చట్టం ఒకే ఎన్నిక సరికాదన్నారు. విభిన్న భాషలు సంస్కృతులకు నిలయమైన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాలని అన్నారు. రాష్ట్రాల ప్రయోజనాలను హక్కులను రక్షించబడాలంటే మోడీ ప్రభుత్వ అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం తగదన్నారు. హైడ్రా పేరుతో పేదలపై ప్రతాపం చూపి ఇల్లు కూలగొట్టడం సరికాదన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసాను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ మండల నాయకులు పోలోజు సైదులు,బద్దం మల్లారెడ్డి, దీకొండ రంగయ్య, బొబ్బిలి వీరయ్య, జనార్దన్, తాళ్లపల్లి చంద్రయ్య, దీకొండ సోమయ్య వెంకన్న గంధసిరి ఎల్లయ్య, రాస మల్ల శ్రీను, ఆశాలు పులుసు లింగయ్యనరసయ్య గజ్జల సత్యం, బద్దం దేవేందర్ రెడ్డి, దూదిగామ మల్లేష్, తాడిపాముల ధనమ్మ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అజయ్ మిశ్రాకు శిక్ష పడకపోవడం దుర్మార్గం




- ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ కేరిలో 2021 అక్టోబర్ 3న కేంద్ర మంత్రి కాన్వాయ్ రైతులపైకి దూసుకెళ్లడంతో నలుగురు రైతులను, ఒక జర్నలిస్టును మృతి చెందారు. మూడేండ్లయినా వారిపై శిక్ష పడకపోవడం దుర్మార్గమని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. దీనిపై ఎస్‌కేఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా అతని కుమారుడుని గూండాలతో కూడిన టెని కాన్వాయ్, ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై పరుగులు తీసింది. ఈ ఘటనలో ముగ్గురు రైతులు మరణించగా, మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా రైతులపై కాల్పులు జరపడంతో ఒక రైతు మరణించారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపై దాడి చేసిన హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా టెనితో సహా అతని మనుషులందరిపై హత్యా నేరాలను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, సిపిఐ జిల్లా నాయకులు బుర్ర వెంకటేశ్వర్లు, టీపీఎఫ్ జిల్లా కన్వీనర్ గుంజలూరి కోటయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఏఐటీయూసీ దంతాల రాంబాబు పిడిఎస్ యు ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, గజ్జల మల్లారెడ్డి, ప్రవీణ్, బాణాల వినోద్ రెడ్డి, బోల్క పవన్, మందడి శ్రీధర్, వీరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**నూతనకల్:** నేడు 132 కేవీ టవర్ నిర్మాణ పనుల కారణంగా (శుక్రవారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలోని నూతనకల్ టౌన్, చిల్పకుంట్ల, ఎల్కపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం జరుగుతుందని ఏఈ ప్రణయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

**హుజూర్‌నగర్** :పట్టణంలోని కనకదుర్గ మాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే కళాశ ప్రతిష్ఠ చేసి కనకదుర్గమ్మను రజిత కవచాలంకరణ చేశారు బాల త్రిపుర సుందరి దేవి రూపంలో అలంకరించారు భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు ఆలయ ప్రధాన అర్చకులు నరగిరి నాధుని రంగ భట్టాచార్యులు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు నిర్మలమైన మనసుకు నిత్య సంతోషానికి బాల్యం చిహ్నాలు అన్నారు అనంతరం మహిళా భక్తులచే సహస్ర పారాయణం చేయించారు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**మఠంపల్లి:** మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా గురువారం శాంతి కల్యాణ మహోత్సవం నిర్వహించారు.ఈసందర్భంగాప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు,చెన్నూరు విజయకుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు బొర్రా వాసుదేవా చార్యులు, తూ మాటి శ్రీనివాసాచార్యులు, పనిభూషణ మంగాచార్యులు,పద్మనాభచార్యులు,బదరీ నారాయణ చార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, ఆంజనేయచార్యులు పాల్గొన్నారు.

**నూతనకల్:** మండల పరిధిలోని వేటంకేపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సుధాకర్, పాల్వాయి సోమయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఎమ్మెల్యే మందుల సామెలు ఆదేశానుసారం కాంగ్రెస్ శ్రేణులు గురువారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మిరియాల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందగా నివాళులర్పించి బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తోణుకులూరు సైదులు గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కుంట్ల చంద్రారెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు కుంట్ల బుచ్చి రెడ్డి, పవన్ రెడ్డి, ఏనగందుల సోమయ్య, పాల్వాయి పరుశరాములు, సూరయ్య, శ్రీను, లింగయ్య పవన్, మతంగి రాములు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్:** పట్టణంలోని మూడో వార్డులో ఎన్జీవోస్ కాలనీలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి దంపతులు అమ్మవారికి వస్త్రాలు సమర్పించి పూజలో పాల్గొన్నారు ఉత్సవాలను భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు.

**మద్దిరాల:** మండలంలోని మామిళ్ళమడవలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మొదటి రోజు దుర్గాదేవి బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భగత్ సింగ్ యువజన సంఘం సభ్యులు గుమ్మడ వెల్లి రాజేష్, కంపెల్లి రవి,వసంపల్లి లింగా రెడ్డి, అంగోతు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడరూరల్:** మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో కాకతీయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా మొదటి రోజు పూజా కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీటల మీద కూర్చున్న దంపతులు పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు కృపారాణి, వీరేపల్లి బ్రహ్మయ్య చౌదరి అరుణ, వీరేపల్లి వెంకటయ్య సైదమ్మ వీరేపల్లి నాగేంద్రప్రసాద్ ఝాన్సీ లు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు కుంకుమ పూజా కార్యక్రమం వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాషా బోయిన భాస్కర్, నెట్టెం నాగేంద్ర, నలజాల రామారావు, మామిడి సైదులు,యానాల బాబురావు, యానాల సత్యం, వీరేపల్లి సత్యం, నలజాల గోవర్ధన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గురువారం వైభవంగా దేవి నవరాత్రి వేడుకలు ప్రారంభం అయ్యాయి. మండలంలో ఏర్పాటు చేసిన దుర్గ ఆలయాలలో ప్రత్యేక హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. అందులో భాగంగా మండలంలోని దుపహాడ్ గ్రామంలోని దేవాలయంలో ఉత్సవ విగ్రహాలకు దేవాలయ నిర్మాణ కర్త, మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు స్వాతి దంపతులు దుర్గ భవాని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు వేద పండితులచే ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీత సరోజనమ్మ, కొప్పోలు రంగమ్మ, మసనం పద్మ, చెరుకుపల్లి ధనలక్ష్మి, మల్లెపల్లి లింగమ్మ, పబ్బతి శంకరమ్మ, బొలిశెట్టి సత్యవతి, పిన్నమనేని విజయ, బిట్టు ధనమ్మ, కత్తి మహేష్, బిట్టు భరత్, ఆనందం రాజేష్, బిట్టు హరీష్, రేపల్లె గణేష్, శ్రీపాది నాగరాజు, బిట్టు నాగమల్లేశ్వరరావు, బిట్టు రాంబాబు, శ్రీపాది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


**మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు: సూర్యాపేట నందు**
**ఓ.ఎస్. నెం.: 05/2024**

మధ్యన:
శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, సూర్యాపేట పట్టణం సూర్యాపేట జిల్లా ...పిటీషనర్
మరియు
1) శ్రీ లింగంపల్లి పవన్ కళ్యాణ్, తండ్రి: రాములు వయస్సు: 34 సం, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం.1-46, గాంధీనగర్, సూర్యాపేట పట్టణం మరియు జిల్లా, పిన్‌కోడ్: 508213. సెల్ నెం.: 9884439459.
2) శ్రీమతి లింగంపల్లి విజయలక్ష్మి భర్త: లింగంపల్లి రాములు, వయస్సు 54 సం, వృత్తి : వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 1-46, గాంధీనగర్, సూర్యాపేట పట్టణం మరియు జిల్లా పిన్‌కోడ్: 508213. సెల్ నెం.: 9846396554.
3) శ్రీ లింగంపల్లి రాములు తండ్రి: లింగంపల్లి నర్సయ్య, వయస్సు: 58 సం, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం.: 1-46, గాంధీనగర్, సూర్యాపేట పట్టణం మరియు జిల్లా, పిన్‌కోడ్: 508213. సెల్ నెం.: 7702385459. ...రెస్పాండెంట్స్

పైన పేర్కొనబడిన ఓ.ఎస్.లో మీరు రెస్పాండెంట్స్‌గా ఉన్నారు. మీ నుండి డబ్బులు రాబట్టుటకై పిటీషనర్ కంపెనీ వారు సూట్ (ఓ.ఎస్) వేసి ఉన్నారు సదరు కేసులో ఎన్ని సార్లు కోర్టు ద్వారా (ఓ.ఎస్) నోటీసులు పంపినను మీకు ముట్టుట లేదు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా! ఇట్టి కేసు వాయిదా తేదీ: 30.10.2024 నాడు కలదు. కావున మీరు ఈ తేదీలోపు గాని అదే రోజు గాని మీరు గాని మీ తరఫున వకీలు ద్వారా గాని పైన కోర్టు లో ఉదయం గం. 10.30 లకు హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకోగలరు, లేనిచో ఇట్టి కేసు మీ యొక్క పరోక్షంలో తీర్మానించబడును అని తెలియచేస్తున్నాను.
(కోర్టు వారి అనుమతితో)
ఇట్లు:
ఎం. ఈశ్వర్ కుమార్,
న్యాయవాది సూర్యాపేట పట్టణం,
సూర్యాపేట జిల్లా.
స్థలం: సూర్యాపేట, తేదీ: 03.10.2024


## డిజిటల్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి





- పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-మద్దిరాల

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మండల అధికారులకు సూచించారు. కుటుంబ సభ్యుల డిజిటల్ కార్డు సర్వే కోసం మండలంలోని రామచంద్రాపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద తీసుకొని కుటుంబ సర్వే నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవార్, పంచాయతీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్‌లు గ్రామాన్ని సందర్శించి కుటుంబ సర్వే పరిశీలించారు. వారి వెంట తహశీల్దార్ అమిన్ సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

**సూర్యాపేట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వేకు కావలసిన వివరాలు గృహయజమాలు సర్వే సిబ్బందికి తెలపాలని ఆర్డీవో వేణు మాధవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణలు అన్నారు. డిజిటల్ సర్వే ప్రారంభంలో భాగంగా 37వ వార్డును ఎంపిక చేయడంతో గురువారం స్థానిక వార్డులో సర్వేను వారు ప్రారంభించి మాట్లాడారు. సర్వేలో గృహ యజమానులు తమ కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ కార్డ్ వివరాలు, వయస్సు, ఫోన్ నెంబర్లు యిచ్చి ఫోటో దిగాలన్నారు. మున్సిపల్ కమిషనర్ బీ. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం యిచ్చే డిజిటల్ కార్డ్‌ల వల్ల ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో పాటు అరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రేషన్‌కార్డ్ క్రింద ఈ కార్డ్ కుటుంబానికి రక్షణ కవచంగా ఉపయోగ పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బైరు శైలేందర్, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అర్ఐ శ్రీదర్, ఎండీ. గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్.ప్రసాద్, ఇండ్ల మనోజ్, ఖదీర్, మెప్మా టిఎంసి శ్వేత, సీఒలు , అర్‌పి లు , అలెటి మాణిక్యం పాల్గొన్నారు.



## కుల అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలి




- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవ తెలంగాణ-సూర్యాపేట

కుల అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. అక్టోబర్ 2 నుండి 5 వరకు జరుగుతున్న కెవిపిఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక న్యూ ఫైర్ స్టేషన్ దగ్గర కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో కుల అసమానతలు కుల అంతరాలు లేని సమాజ స్థాపన కోసం అందరూ కలిసి రావాలన్నారు.రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలో ఉన్న పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగే విధంగా వ్యవహరిస్తూ కులాల మధ్య మతాల మధ్య కొట్లాట పెడుతున్నారని విమర్శించారు. ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలనే లక్ష్యంగా ఏర్పడిన కెవిపిఎస్ 26 సంవత్సరాలుగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దేశంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం కుల అంతరాలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మదన్, భరత్, తేజ, గోపి, మల్లేష్, చరణ్, మహేష్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడికి నిరసనగా న్యాయవాదుల విధులు బహిష్కరణ

నవతెలంగాణ-తుంగతుర్తి

నాంపల్లి కోర్టు న్యాయవాది ఎం.ఏ ఖలీల్ పై పోలీసులు దాడిని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల తరచుగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు.నాంపల్లి కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాది ఎం.ఏ ఖలీల్ ను ఆకారణంగా కొట్టి గాయపరిచిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ మధ్యకాలం పోలీసులు న్యాయవాదులపై దాడులు ఎక్కువగా చేస్తున్నారని వాటిని ప్రభుత్వం అరికట్టి న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జిల్లా కుమార స్వామి,న్యాయ వాదులు భానోత్ ప్రతాప్ జిలకర చంద్రమౌళి,గుగులోత్ రాజారాం,బానోత్ సతీష్, వేల్పుల అనిల్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

## లకీంపూర్ కేరి రైతుకుటుంబాలను ఆదుకోవాలి




నవతెలంగాణ-హుజూర్ నగర్

లకింపూర్ కేరి ఉద్యమంలో మరణించిన రైతు కుటుంబాల ను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్‌కెఎం పిలుపు మేరకు స్థానిక మిర్యాలగూడ రోడ్డులో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అక్టోబర్ మూడున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా లకింపూర్ పట్టణ కేంద్రంలో ఉద్యమిస్తున్న రైతులపై ఆనాటి కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆసీస్ మిశ్రాఅక్రమంగా వాహనం నడపడంతో నలుగురు రైతులతో పాటు జర్నలిస్టు మరణించాడు అన్నారు వీరికి ఎక్స్గ్రేషియా తో పాటు ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు నలుగురి మరణానికి కారణమైన ఆసిస్సు రా కఠినంగా శిక్షించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ కే యు జాతీయ కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంకట్ డ్డి రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్ దుగ్గి బ్రహ్మం గుండు వెంకటేశ్వర్లు వట్టెపు సైదులు జడ శ్రీనివాస్ సిఐటియు నాయకులు శీలం శ్రీను దొంతగాని సత్యనారాయణ ఎల్లావుల రమేష్ జెట్టి ప్రసాద్ మామిడి వెంకయ్య జడ వెంకన్న చిన్నం వీరమల్లు పాశం వెంకటనారాయణ జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్:** యూపీలో నలుగురు రైతులను ఒక జర్నలిస్టును చేసిన హత్యను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేసినట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోనిశిల్పకుంట్లలో కొవ్వొత్తులతో నిరసన తెలిపి అమరవీరులకు నివాళులర్పించి వాళ్ళ ఆశయా సాధన కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కూసు సైదులు సిఐటియు మండల కార్యదర్శి బొజ్జ శ్రీను




రైతు సంఘం నాయకులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి సామ సురేందర్ రెడ్డి సామ వెంకట్ రెడ్డి కూసు రాంబాబు కూసు వెంకన్న జటంగి లింగయ్య దగ్గుల రామచంద్రు మున్న నాగమల్లు జటంగి ప్రవీను జటంగి సతీషు భువనగిరి బిక్షం మల్లయ్య భువనగిరి శ్రీకాంత్ గునిగంటి సాయిలు గోపి తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల కేంద్రంలోని పాత గ్రామంలో మరియు చౌరస్తా సమీపంలో గురువారం దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ప్రారంభ శోభయాత్ర చౌరస్తా నుండి మండపాల వరకు వైభవంగా సాగింది. పెళ్లిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ దుర్గే దుర్గతి నాశిని అనే శ్లోకం భక్తులకు శుభాలను కలుగజేస్తుందని ఈ శరన్నవరాత్రులలో దుర్గాదేవిని దర్శించుకోవడం వల్ల దుర్గతులను పోగొట్టి సద్గతులను ప్రసాదిస్తుందని దివ్య రూపిణీ అయిన దుర్గమ్మ దర్శనం సకల శ్రేయోధాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, మూల అశోక్ రెడ్డి, పాలెపు చంద్రశేఖర్, బత్తుల శ్రీధర్, పేరాల వీరేష్, ధరావత్ జుమ్మిలాల్,ఏనుగుల ఎర్రయ్య, గాదరబోయిన లింగయ్య, దీన్ దయాల్, మేడ బోయిన యాదగిరి పాల్గొన్నారు.

**నేరేడుచర్ల:** పట్టణంలోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవత్ ధ్వజారోహణ కార్యక్రమానికి స్థానిక ఎస్సై రవీందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ కొనతం ఆదిరెడ్డి, ఆలయ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి, కోశాధికారి నాగండ్ల శ్రీధర్, సభ్యులు కొనతం సత్యనారాయణ రెడ్డి,కోణతం కృష్ణారెడ్డి,కట్టా. గణేష్ రెడ్డి, తాళ్ళ సురేష్ రెడ్డి, రాచకొండ రామన్న, బాల వెంకటేశ్వర్లు, రాగిరెడ్డి మోహన్ రెడ్డి, పారేపల్లి శేఖర్ రావు ,కొదమగుండ నాగేష్, ధనుంజయ నాయుడు,ఆకారపు వెంకటేశ్వర్లు, కొణతం రాంరెడ్డి, పార్వతి, నక్కా రమాదేవి, మరియు భక్తులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

గ్రామపంచాయతీ సిబ్బందికి రెండవ పీఆర్సీ వర్తింపచేయాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఐటీయూ నాయకులు ఎస్కే యాకూబ్ అన్నారు. మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో సిబ్బంది సమస్యలపై మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపడితే పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి పర్మిట్ చేస్తానని తమ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించి ఈ ప్రకటనతో పంచాయతీ కార్మికుల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరిగి గెలుపు కొరకు అనేక కృషి చేశారని అన్నారు ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నప్పటికీ పంచాయితీ కార్మికుల సమస్యలు పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా ఉందని అన్నారు. రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి అనేది సార్లు తీసుకుపోయినప్పటికీ ఇంతవరకు పరిష్కారం చేయటం సరైనది కాదని అన్నారు ఇంకా పంచాయతీ కార్మికులకు గత అయిదారు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గోపగాని సత్యనారాయణ రాజు బాలకృష్ణ నాగరాజు నవీన్ మహేష్ వీరబాబు వెంకటేశ్వర్లు వీరస్వామి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ నూతనకల్

ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలో మాత యూత్, బొర్రా యూత్ లకు రెండు దుర్గామాత విగ్రహాలను తన సొంత ఖర్చులతో అందజేసినట్లు తెలిపారు భక్తులు ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపుకొని సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బొర్రా యూత్, మాత యూత్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాల నేపంతో వ్యక్తిపై దాడి

నవతెలంగాణ-తిరుమలగిరి

మంత్రాలు చేస్తున్నాడానే నెపంతో ఓ వ్యక్తిపై నలుగురు వ్యక్తులు దాడి చేసిన ఘటన బుధవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో చోటుచేసుకుంది. పీట్ల పరశురాములు అనే వ్యక్తి ఇంట్లో పూజలు చేసుకుని బహిర్భూమి వెళ్లి వస్తుండగా కాలనీ చెందిన వేముల యాదమ్మ, రాములు, శంకర్, రాజులు కలిసి పరశురాములును స్తంభానికి కట్టివేశారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరశురాములు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తీసుకెళ్లారు. పరశురాములు ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు చేశామని ఎస్సై సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందిన కాలంలో మూఢనమ్మకాలను ఎవరు నమ్మొద్దని, ఇలాంటి సంఘటనకు పాల్పడితే కేసులు అవుతాయని హెచ్చరించారు. త్వరలో కాలనీలో మూఢనమ్మకాలపై కళాజాత కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## 'యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు'

నవతెలంగాణ-అర్వపల్లి

నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని దానికి బానిసలుగా మారితే జరిగే నష్టాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం చే కళా ప్రదర్శన కార్యక్రమను మండలంలోని జాజిరెడ్డిగూడెంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు,పారిశుధ్యం,ఆరోగ్యం, ప్రకృతి వైఫల్యాలు ఎలా జరుగుతున్నాయి, తెలంగాణ సాంస్కృతిక సారధి, సూర్యాపేట జిల్లా, ఈర్ల సైదులు (సాయి) కళాబృందంచేలి కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు సైదులు కాటి నాగరాజు) మాగి శంకర్ గడ్డం మేడిపల్లి వేణు ఉదయ్ పాలకుర్తి శ్రీకాంత్ పాకఉపేందర్ గజ్జి మంజులసిరిపంగి రాధ నెమ్మాది స్రవంతి పోతరాజు శిరీష గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐటీఐ భవన నిర్మాణానికి రూ.14.35 కోట్ల నిధులు విడుదల

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద నిర్మించనున్న ఐటిఐ కళాశాల భవన నిర్మాణానికి 14.35 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు అంతేకాకుండా కళాశాలకు ప్రిన్సిపాల్ తో పాటు 8 పోస్టులను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు కళాశాలలో ఎలక్ట్రిషన్ ఫిట్టర్ డ్రాఫ్ట్ మెన్ డీజిల్ మెకానిక్ వెల్డర్ కోర్సులు ఉంటాయన్నారు 216 మంది విద్యార్థుల తో కళాశాల ప్రారంభం కానుంది అన్నారు గతంలో తాను మంజూరు చేయించిన అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్ సమీపంలో రామస్వామి గట్టు వద్ద కొత్తగా మంజూరైన పారిశ్రామిక శిక్షణా సంస్థ నెలకొల్పనున్నట్లు తెలియజేశారు ఈ ఐటిఐ కళాశాల తో మీ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఈ ప్రాంతంలో ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీలలో ఉద్యోగ అవకాశాలు విరివిగా వచ్చే అవకాశం ఉందన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | అక్టోబర్ 04, 2024 | www.navatelangana.com


## సీపీఐ(ఎం) గ్రామకార్యదర్శిగా మల్లెబోయిన బాలయ్య ఎన్నిక

**నవతెలంగాణ-గుండాల**

మండలంలోని పెద్దపడిశాల సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శిగా మల్లెబోయిన బాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం పెద్దపడిశాలలో పోతరబోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన మహాసభకు హాజరైన ప్రతినిధులు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గతంలో మల్లెబోయిన బాలయ్య గ్రామ శాఖ కార్యదర్శిగా,మండల కమిటీ సభ్యునిగా బాధ్యతలు విజయవంతంగా నిర్వహించారు.గ్రామంలో ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని,నడి ఊర్లో ఉన్న సబ్సిడీ బావిని పూడ్చి వేయాలని,జానకిపురం సదర్శాపురం రోడ్లకు బీటీ వేయాలని స్థానికంగా జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన జిల్లా,మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో పార్టీ బలోపేతానికి, అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



## రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**

భువనగిరి మండలంలోని బండసోమారం గ్రామానికి చెందిన రైతు గుండేటి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి చందుపట్ల బ్యాంకు తరఫున రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి, డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బురు మహేందర్, భూర్గు సౌజన్య, సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ, గుర్రం నాగరాజు, సభ్యులు,రైతులు పాల్గొన్నారు.



# గోకారం చెరువును గోదావరి జలాలతో నింపాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

**నవతెలంగాణ-వలిగొండ రూరల్**




మండలపరిధిలోని గోకారం గ్రామానికి చెందిన రామసముద్రం చెరువును మినీ రిజర్వేయర్‌గా చేసి గోదావరి జలాలతో నింపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.బుధవారం సాయంత్రం గోకారం ఆ పార్టీ 14వ మహాసభ సిర్పంగి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండి జహంగీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గోకారం గ్రామంలో ఉన్న చెరువు ద్వారా నార్కట్‌పల్లి వరకు సాగునీరు అందించడానికి ఉపయోగపడుతున్న పరిస్థితి ఉందన్నారు. కానీ చెరువులోతు తగ్గిపోవడం వలన నీటి సామర్థ్యం తగ్గి కింది గ్రామాలకు సంబంధించిన రైతులకు సాగు నీరందే విషయంలో ఇబ్బంది జరుగుతుందని తెలిపారు.ధర్మారెడ్డిపల్లి కత్వా నుండి గోకారం చెరువు వరకు ఉన్న తూములకు తలుపులు లేకపోవడం వల్ల, మధ్యలో ఉన్న కల్వర్టులు కూలిపోవడం వలన నీరు సాఫీగా రావడానికి అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.వెంటనే ధర్మారెడ్డిపల్లి నుండి గోకారం చెరువు వరకు కాల్వకు సంబంధించిన తూముడోర్లు, కల్వర్టుల నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రాంతానికి సంబంధించిన రైతంగం పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు.మూసీ నీటిని ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది కానీ ఆ మూసీ నీరు పూర్తిగా కలుషితం కావడం వల్ల దాంతో పండించిన పంట తినడం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని కాబట్టి పక్కనే వెళ్తున్న గోదావరి జలాలను గోకారం చెరువులోకి నింపి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండలకార్యదర్శి సిర్పంగి స్వామి, మండల నాయకులు తుర్కపల్లి సురేందర్,కవీడే సురేష్ పబ్బు నారాయణ,నారి జంగయ్య నారి రామస్వామి,పబ్బు యాదగిరి దేశపాకబాబు,రావుల ఈశ్వరయ్య గంజి శ్రీనివాస్,తొర్పునూరి శంకరయ్యతదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయాలి

- **ఐద్వా జిల్లా కార్యదర్శిబట్టుపల్లి అనురాధ**

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**




కాంగ్రెస్ గడిచిన ఎన్నికల హామీలలో మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి రూ.2500 పథకాన్ని అమలు చేయాలని ఐద్వా, జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.ఆలేరు మున్సిపల్ పట్టణ ఐద్వా (అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం) మహాసభ గురువారం కాటమయ్యనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ, ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు.వెంటనే మహిళలకు మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సైతం అమలుకు నోచుకోలేదన్నారు.కొంతమందికి ఇచ్చి,మిగతా వారికి మొండిచేయి చూపిస్తున్నారని విమర్శించారు.బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నా, బీడీ కార్మికులకు షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలు తమ బస్తీలలో ఉన్న సమస్యలపై అవగాహనతో చైతన్యంతో సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పురుషులతో సమానంగా మహిళలు ఆర్థిక సామాజిక రంగాల్లో ముందుండాలని సూచించారు.తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఆరుట్ల కమలాదేవిస్ఫూర్తితో ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**ఐద్వా పట్టణ నూతన కమిటీ ఎన్నిక**

ఐద్వా పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలుగా రాజబోన భాగ్య, ప్రధాన కార్యదర్శిగా ఐలి చంద్రకళ, ఉపాధ్యక్షురాలుగా మోరిగాడి స్వరూప, సహాయ కార్యదర్శిగా అంగిరేకులభాగ్య, కోశాధికారిగా మోరిగాడి మంజుల,కమిటీ సభ్యులుగా గనగాని భాగ్య, ఐలి అంజమ్మ, దిండి స్వరూప, ఎలగందుల పద్మ ,రచ్చ వజ్రమ్మ, మెరుగు నర్సమ్మ, లక్ష్మీ బండ్ల లక్ష్మి లన ఎన్నుకున్నారు.

## ఘనంగా దుర్గామాతా ఉత్సవాలు

**నవతెలంగాణ-మోత్కూర్**

మున్సిపల్‌కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు కూడళ్లలో యూత్, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అమ్మవార్లను ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించారు.అంగడి బజార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రతిష్ఠించి పూజారి పారునంది హరిబాబుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఎడ్ల తిరుమలేష్, ఎలిమినేటి సాయి, జెటంగి ప్రవీణ్ కుమార్, బోయిని యాకు, బుర్ర ఉపేందర్, ఎడ్ల యాకు, అవిశెట్టి భాస్కర్, ఎడ్ల శేఖర్, బీసు నవీన్, ఎడ్ల సంతు, అవిశెట్టి ఉత్తేజ్, పురుగుల శ్రీను, బోయిని మత్స్యగిరి, బుడిగె నరేష్, పుల్కరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరుటౌన్:** దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలేరు పట్టణంలో ప్రారంభమయ్యాయి.ఆలయ అర్చకులు ఆలేటి రంగన్నపంతులు, ఇతర అర్చకులు పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నీలం పద్మా వెంకటస్వామి, చింతలపని సునీత , బేతి రాములు, కటికే గోపి, నంద గంగేశ్, శ్రీనివాస్,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :**మున్సిపల్ పట్టణ కేంద్రంలో మార్కండేశ్వర స్వామి దేవాలయం పద్మశాలి వేదిక వద్ద.దుర్గా కమిటీ ..ఓల్డ్ సిటీ భీమనపల్లి,కప్రాయిపల్లి, రేవనపల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు.శివారెడ్డిగూడెం గ్రామంలో దుర్గాభవాని యువజన కమిటీ ఆధ్వర్యంలో దుర్గా పూజకార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సౌండ్ బాక్సులు అందజేత

**నవతెలంగాణ-వలిగొండరూరల్**

మండలంలోని రెడ్లరేపాకకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త గుర్రం లక్ష్మారెడ్డి సౌజన్యంతో ఏర్పాటుచేసిన సౌండ్ బాక్సులను మాజీ ఎంపీటీసీ చేతుల నోముల మల్లేష్ చేతులమీదుగా గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులకు రూ.50 వేల విలువగల సౌండ్‌బాక్సులు, హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.50 వేల రూపాయల విలువగల సౌండ్ బాక్స్ లను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ జహంగీర్,కందుల శ్రీను,నోముల వెంకటేష్, బోదాసు బాలరాజు,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిట్టబోయిన రమేష్,చెవ్వ అశోక్, తిరుమలేష్, సంపత్,మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్యం- జీవన ఎరువుల వాడకంపై శిక్షణ

- **ఏరువాక కేంద్రం ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుకుమార్**

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, వ్యవసాయ కళాశాల విద్యార్థినుల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని మోటకొండూర్ గ్రామ పంచాయత్లో "నేల ఆరోగ్యము జీవన ఎరువుల వాడకం" అనే అంశంపై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి .అనిల్‌కుమార్, శాస్త్రవేత్త కే.మమతలు హాజరై మాట్లాడారు.గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషనాత్మక సదస్సు నిర్వహించారు.గ్రామంలో గల వనరులను వివరిస్తూ, అధిక దిగుబడికి పాటించవలసిన మెళకువలను రైతులకు వివరించారు. నేల ఆరోగ్యం- జీవన ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. వివిధ పోషకాలనందించే జీవన ఎరువులను వాడడం ద్వారా 30-40 శాతం ఎరువుల వాడకాన్ని తగ్గించి ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చని తెలిపారు. వరిలో అజోల్లా వాడకం ద్వారా అధిక మొత్తంలో సేంద్రీయ పదార్థాన్ని భూమికి అందించవచ్చని, 2 కిలోల భాస్వరాన్ని కరిగించే బాక్టీరియాను 200 కిలోల బాగా మాగిన పశువుల ఎరువులో కలిపి 7-10 రోజులు మాగబెట్టి ఆఖరి దుక్కిలో ఒక ఎకరానికి చల్లినట్లైతే భూమిలోని భాస్వరం లభ్య స్థితిలోనికి వచ్చి నాణ్యమైన దిగుబడులను పొందవచ్చన్నారు.పప్పు జాతి పంటల మరియు అపరాల పంటలకు 200 గ్రాముల రైజోబియంను బెల్లంపాకంలో కలిపి విత్తనానికి పట్టించినట్లయితే వాతావరణంలోని నత్రజనిని స్థిరీకరించి మొక్కలకు అందిస్తుందని వివరించారు. ప్రస్తుతం వరి, ప్రత్తి పంటలో చేపట్టవలసిన సమగ్ర చీడ పీడల యాజమాన్యం గురించి వివరించారు.యాసంగిలో వేసుకోదగ్గ పంటలు వాటి వివరాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ గ్రామ వ్యవసాయ కళాశాల విద్యార్థినులు బిందు, సాయి స్పందన, హర్షిత, ఉషారాయ్,శివాని, గ్రామ అభ్యుదయ రైతులు- బుగ్గ వెంకటేశ్, భుమాండ్ల ఐలయ్య ఎల్లారెడ్డి,పండరీనాథ్,రైతులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహావిష్కరణ

**నవతెలంగాణ-భువనగిరి**



మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు.కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, స్థానిక కౌన్సిలర్ గంగాభవాని, జయంతి సందర్భంగా సేవాదళ్ ఆధ్వర్యంలో అల్పాహారం వచ్చిన వారందరికీ అందజేశారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షులు డాకూర్ ప్రకాష్ ఆధ్వర్యంలో అల్పాహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, జనరల్ సెక్రెటరీ ఎండి వాజిద్,బెండ బాలరాజ్, చల్లగురుగుల రఘుబాబు, కౌన్సిలర్ పడిగెల ప్రదీప్, భాషబోయిన రాజేష్ నరసింహం, ముల్తానుషా,సోమ రవీందర్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ కాలియా స్వాతి, రేవంత్ సేన అధ్యక్షులు ఎండి నజీర్ కౌన్సిలర్ సల్లావుద్దీన్, బెండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**



రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ-2024 ఫలితాలు విడుదలైన సందర్భంగా మండలంలోని అనంతారం గ్రామ శివారులో గల వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన ఆయా పోస్టులకు సంబంధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను కలెక్టర్ హనుమంతు కే జెండగే గురువారం సందర్శించి పరిశీలించారు. వెన్నెల కళాశాలలో జరుగుతున్న అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన అక్టోబర్ 5వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటివరకు మన జిల్లాకు సంబంధించి 629 అభ్యర్థులకుగాను 194 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయ్యిందన్నారు.కమిటీల ద్వారా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ద్వారా సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సత్తమ్మకు ఘననివాళి

**నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్**

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గురువారం, కాల్నే సత్తమ్మ అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య వారి మృతదేహానికి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నవతెలంగాణ-రామన్నపేట**




తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి చిహ్నంగా మహిళలు జరుపుకునే అద్భుతమైన పూల పండుగ అయినా బతుకమ్మ వేడుకలను గురువారం మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చారు.అనంతరం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు వర్ణించే ఆట పాటలతో, ఆనందోత్సాహాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, ఉపాధ్యాయులు రషీద్, మురళి, శ్రీనివాస్, నరేష్, ప్రవీణ్, జానకి, ఉమారాణి, పూనం మహాలక్ష్మీ, వినోద, మానస, మమత, విజయ, కరుణ, లావణ్య, చైతన్య, ధనలక్ష్మి, శైలజ, శృతి, ఫారియా, అస్మా కల్యాణి, స్నేహ, సుమలత పాల్గొన్నారు.

## కురుమ,గొర్ల కాపర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో కురుమ సంఘం,గొర్రెల కాపరి సంఘం నూతన కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా పెద్ద కురుమలు ఇక్కిరి ఉప్పలయ్య, జూకంటి బీరయ్య,అధ్యక్షులు బండి శ్రీనివాసులు, ఉపధ్యక్షులు జన్నే మల్లేష్,ప్రధాన కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్,కోశాధికారి జూకంటి సత్తయ్య,సహాయ కార్యదర్శి ఇక్కిరీ శ్రీహరి, కార్యవర్గ సభ్యులు ఇక్కిరి మల్లయ్య, బండి రమేష్,జూకంటి శ్రీను,కూకట్ల రాజు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాగృతి కళాశాలలో బతుకమ్మ సంబురాలు

**నవతెలంగాణ-భువనగిరి**



స్థానిక జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు ప్రతి తరగతి నుండి బతుకమ్మను పేర్చి సంప్రదాయ దుస్తులతో బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ విద్యతోపాటు సంప్రదాయాలను పాటించడం తెలుగు ప్రజల గొప్పతనమన్నారు. ప్రపంచవ్యాప్తంగా కూడా బతుకమ్మకు మంచి ఆదరణ ఉందన్నారు.భవిష్యత్‌తరాలకు కూడా ఇట్టి సంప్రదాయాలను అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.బతుకమ్మ సెలక్షన్లను నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి మహిళా అధ్యాపకులు సుధ, సవిత, శ్రావణి ,సోనీ, జ్యోతి, శ్రీశ పాల్గొన్నారు

## ప్రమీల ఫార్మసీని ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**



చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ప్రమీల ఫార్మసీని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సూచించిన ప్రిస్క్రిప్షన్స్‌ని,నాణ్యమైన మందులను రోగులకు అందించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, కాంగ్రెస్ నాయకులు బొడిగె బాలకృష్ణగౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్,మొగుదాల రమేష్‌గౌడ్, షాప్ యజమానులు సింగిడినేనిశ్రీనివాసరావు,గొల్లపూడి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట 168 సర్వేనెంబర్ స్థలంపై రాచుకొంటున్న వివాదం

- **కలెక్టర్ వద్దకు చేరిన పంచాయితీ**

**నవతెలంగాణ-రాజపేట**

మండలంలోని బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని 168 సర్వేనెంబర్‌లోని కాలనీ స్థలం వివాదం గురువారం కలెక్టర్ వద్దకు చేరింది. గ్రామస్తులు కలెక్టర్‌ను ఆశ్రయించి కాలనీవాసులకు సంబంధించిన గతంలోని ధ్రువీకరణ పత్రాలను ఆధారాలతో చూపించగా రాజపేట మండల రెవెన్యూ అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేస్తూ వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలు రాజపేట రెవెన్యూ కార్యాలయంలో ఆఫీస్ కాపీలు లభించకపోవడం పట్ల కాలనీవాసులు,గ్రామ పెద్దలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల అట్టి స్థలాన్ని కొనుగోలు చేసిన వ్యక్తి కోర్టును ఆశ్రయించి న్యాయం చేయాలని విన్నవించుకున్నాడు. బేగంపేట కాలనీ స్థల వివాదం సమస్య గ్రామం నుండి మండలానికి మండలం నుండి జిల్లాస్థాయికి చేరుకుంది.త్వరలో పరిష్కారం కాకపోతే పరిస్థితి ఉద్రిక్తంగా మారనుంది.

## గుంటి శ్రీనివాస్‌ను పరామర్శించిన కల్లూరి రామచంద్రారెడ్డి

**నవతెలంగాణ-రాజపేట**

రాజపేట మండలం కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి( చదువు) కమలమ్మ అనారోగ్యంతో మరణించగా. వారి కుటుంబాన్ని గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొల్లా కొండల్‌రెడ్డి, మీస మల్లయ్య,కాకల్లా రామచంద్రం,ఉట్కూరి అంజయ్య, గుల్లన తిరుమలేష్, మీసా వెంకటేష్ (ఈటీవీ), పారిశ్రామికవేత్త చెల్మెడివెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**రాజపేట:** రాజపేట మండలంలో బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో భాగంగా గురువారం రెండవ రోజు అటుకుల బతుకమ్మ కొనసాగింది. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రధాన కూడళ్లలో, ఆలయాల వద్ద బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆర్యవైశ్య మహిళలు సంప్రదాయంగా రెండో రోజు బతుకమ్మను కూడా జరుపుకున్నారు. అనంతరం ఆలయం ఆవరణలోని ప్రత్యేక కొలనులో బతుకమ్మలను పాటలు పాడుకుంటూ నిమజ్జనం చేశారు. వెంట తెచ్చిన ప్రసాదాన్ని పంచుకున్నారు.

**రాజపేట:** రాజపేట పట్టణ కేంద్రానికి చెందిన రాక్స్ యూత్ అసోసియేషన్ వారు దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లక్కీ డ్రా ఏర్పాటు చేశారు. గురువారం లక్కీ డ్రా స్కీమ్ ను యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రారంభించారు. రాజపేటలో ఏర్పాటుచేసిన నవరాత్రి దేవి మాత ప్రత్యేక శిబిరం వద్ద ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ప్రదర్శిస్తూ, లక్కీ డ్రా ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. 300 రూపాయలతో ఒక కూపన్ కొనుగోలు చేసి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని, లేకపోతే అమ్మవారి ఉత్సవాలకు తమ వంతు బాధ్యతగా 300 రూపాయల విరాళం అందజేసిన వారవుతారని నిర్వాహకులు చెప్పారు.లక్కీ కూపన్ విక్రయం ప్రారంభమైనట్టు చెప్పారు. ఈనెల 13వ, తేదీన డ్రా తీయనున్నట్లు రాక్ యూత్ అసోసియేషన్ చెప్పారు.

**రాజపేట:** రాజాపేటలోని ప్రభుత్వ హాస్పిటల్ ముందు అక్రమ దర్గా నిర్మాణం చేస్తున్నారని పలుమార్లు ఎంపీడీఓ, తహసీల్దార్ల దృష్టికి తీసుకొచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు బజరంగ్‌దళ్ నాయకులు గురువారం తెలిపారు. షెడ్డు నిర్మాణం చేసిన వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని బజరంగ్ దళ్ నాయకులకు చెప్పామన్నారు.

# ప్రజాపాలన నిధులు స్వాహా...?

- **సుమారుగా 260000 పైచిలుకు దరఖాస్తులు**
- **రూ.13 లక్షల నిధులు స్వాహా....?**

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రజాపాలన పేరుతో గ్రామపంచాయతీల వద్ద ప్రజల నుంచి వినతులను స్వీకరించింది. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయడానికి ఒక్కో దరఖాస్తు 5 రూపాయల చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయించింది. కానీ క్షేత్రస్థాయిలో నిధులు ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శులకు అందలేదు.

**జిల్లాలో 2 లక్షలా60 వేలకు పైచిలుకు దరఖాస్తులు**

**ప్రజలవద్దకే పాలన నినాదంతో 2023 డిసెంబర్‌లో** నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గవర్నమెంట్ 2023 డిసెంబర్ 28 తేదీ నుంచి జనవరి 06 2024 వరకు దరఖాస్తులను స్వీకరించింది.యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు, ఆరు మున్సిపాలిటీలకు గాను భువనగిరి మండలంలో 16,410 దరఖాస్తులు వచ్చాయి. అలాగే మిగతా 16 మండలాల్లో పదివేల చొప్పున, ఆరు మున్సిపాలిటీలలో పదివేలకు పైచిలుకు రాగా మొత్తంగా చూస్తే 2,60,000 పైచిలుకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.కానీ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శులకు నిధులు అందలేదు.కాగా సూర్యాపేట, నల్లగొండ జిల్లా పంచాయతీ కార్యదర్శులకు నిధులు అందినట్టు సమాచారం.కాగా దరఖాస్తులకు సంబంధించి 6 గ్యారంటీలను అమలు చేయడానికి ప్రజాపాలన దరఖాస్తుల కీలకంగా మారాయి.అందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా దరఖాస్తుకు రూ.5 చొప్పున చొప్పున ఖర్చు చేసి మరి కంప్యూటర్లు అప్‌లోడ్ చేసింది. కంప్యూటర్లో అప్లోడ్ చేసిన దరఖాస్తు ఆధారంగానే వారి అర్హతను బట్టి ఆరు గ్యారెంటీపథకాలను అమలుచేస్తుంది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా అధికారులు పనిచేయాల్సి ఉండగా, ప్రజాపాలనలో దరఖాస్తులకు వచ్చిన సుమారు 13 లక్షల నిధులను ఇంతవరకు సెక్రెటరీలకు అందజేయకపోవడంతో ఆ నిధులు ఏమయ్యాయి?ఆ నిధులను ఎవరైనా స్వాహా చేశారని అనుమాన వ్యక్తమవుతున్నాయి. ఈవిషయమై అదనపుకలెక్టర్ గంగాధర్‌ను ఫోన్‌లో సంప్రదించగా తనకు సమాచారం లేదన్నారు.జిల్లా పంచాయతీ అధికారి సునంధను ఫోన్‌లో సంప్రదించగా ఈవిషయం తనకు తెలియదని సీపీఓను అడగాలని సమాధానం దాట వేశారు.

## వికలాంగుల ఉచిత బస్‌పాస్ మేళా

నవతెలంగాణ-హాలియా



మండలకేంద్రంలోని హాలియా బస్టాండ్‌లో గురువారం దేవరకొండ డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. సుమారు 40 మంది వికలాంగులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారు దీనికి సంబంధించిన ఖర్చును కాంగ్రెస్ నాయకులు రాజా రమేష్ యాదవ్ సహాయం చేశారు. హాలియా మండల వికలాంగుల అధ్యక్షులు పిల్లి బాలకృష్ణ నియోజకవర్గ ఇన్చార్జి బషీర్ సత్యనారాయణ మహిళా అధ్యక్షురాలు చైతన్య రరెడ్డి మాట్లాడుతూ వికలాంగుల బస్‌పాస్‌కు అయిన ఖర్చును భరించిన రాజారమేష్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డిపో బస్ స్టాప్ ఇంచార్జి సింహాద్రి యాదవ్ బస్టాండ్ కంట్రోలర్ సంపత్,వికలాంగులు ముని వెంకటేష్, శంకరయ్య, నాగరాజు, రాము, శ్రీనివాస్, సైదులు,వీరయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలం తుంగపహడ్ గ్రామ శివారులో మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్నట్లు రూరల్ ఎస్ ఐ లోకేష్ తెలిపారు.బాపట్ల జిల్లా చిన్న గంజాం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ అలీ (37)సంగం డెయిరీఫామ్‌లో కూలీ పని చేసేందుకు వచ్చాడు.కొన్ని రోజులుగా పని చేస్తూ మద్యం సేవిస్తున్నాడు.గురువారం బీడు భూమిలో పడి ఉండటాన్ని సురేష్ చూసి పరిశీలించగా చనిపొయి ఉన్నాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా అతని పక్కన మద్యం సీసాలు ఉన్నాయి. దీంతో బోజనం చేయకపోవడం వలన మృతి చెంది ఉండవచ్చన్నారు. సురేష్ ఫిర్యధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు .

# బొడిగె లక్ష్మయ్య సమాజానికి తీరని లోటు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-రామన్నపేట



ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది బోడిగే లక్ష్మయ్య మరణం కుటుంబానికే కాకుండా సమాజానికి తీరని లోటని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు.మండలంలోని శోభనాధపురం గ్రామంలో లక్ష్మయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మయ్యప్రజా సమస్యల పరిష్కారానికి తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు.బొడిగే లక్ష్మయ్య విద్యార్థి దశ నుండి విద్యార్థిగా ఎస్ఎఫ్ఐ సంఘంలో, యువకుడుగా డీవైఎఫ్ఐ యువజన సంఘంలో, గీత కార్మికులు, లాయర్ల సమస్యల పరిష్కారానికి ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు లో నిరంతరం సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహించారన్నారు. ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ప్రజాసమస్యలపై పనిచేయాలన్నారు.న్యాయవాద వృత్తిలో పనిచేస్తూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, న్యాయవాదులకు రక్షణ చట్టం కావాలని, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని, న్యాయవాద సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. నివాళులు అర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి, రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మజీద్, ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటిరవీందర్, మాజీ అధ్యక్షులు రావుల రవీందర్‌రెడ్డి, సీనియర్ అడ్వకేట్ దూసర్ల నరేందర్‌రావు, పాల్వంచ జగతయ్య, నకిరేకంటిమొగులయ్య, యదాసు యాదయ్య, ఎంవీ.రమణ, జల్లెల పెంటయ్య,బొడ్డుపల్లి వెంకటేశం,పబ్బతి లింగయ్య, ఎండి రషీద్, గోగు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాల ఆధారంగా యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

- శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

లక్ష్యాల ఆధారంగా యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ మాసం 28, 29, 30 తేదీల్లో జరగనున్నాయని ఉపాధ్యాయ నల్లగొండ ఖమ్మం వరంగల్ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలో ఎస్ బి ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో గురువారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మహాసభల నిర్వహక ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశంలో, ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే విధంగా రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని చెప్పారు. రాబోవు డిసెంబర్ మాసంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను నభూతో, న భవిష్యత్తు అనే విధంగా ఘనంగా నిర్వహించాలని, నల్గొండ జిల్లా నాయకులకు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణ నల్గొండ జిల్లాకు ఇచ్చిన ఒక అవకాశంగా ఉపయోగించుకోవాలని, ఈ మహాసభల ద్వారా ప్రభుత్వ విద్యా రంగం బలోపేతానికి కృషి చేయాలని కోరారు




**యూటీఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు**
**రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య**

ఉమ్మడి రాష్ట్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయినాయని రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జంగయ్య పేర్కొన్నారు , మన సంఘం పూర్వ నాయకులు ఏవిఎస్ కామ్రేడ్ రాంరెడ్డి గారు చెన్నుపాటి త్యాగాల వలన మన సంఘం ముందుకు వెళుతుందని వారి యొక్క ఆశయాలకు అనుగుణంగా మనం పని చేయాలని కోరుతూ, రేపు జరగబోవు రాష్ట్ర మహాసభలను వారు చూపిన మార్గంలో నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు.

**మహాసభలతో సంఘం ప్రతిష్ట పెరిగింది**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు**

, ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ జిల్లాలో 2009లో రాష్ట్ర మహాసభలు నిర్వహించుకున్నామని, అప్పుడు జరిగిన ఆ మహాసభల తర్వాత జిల్లాలో సంఘం యొక్క ప్రతిష్ట పెరిగి సంఘం బలోపేతం అయిందని,రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు చెప్పారు.అదేవిధంగా జిల్లాల విభజన తర్వాత అన్ని జిల్లాలలో , రాష్ట్రంలో సంఘం బలపడిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి కోశాధికారి లక్ష్మారెడ్డి రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి నాగమణి సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి , తుమ్మల వీరారెడ్డి , కృష్ణమూర్తి గారు బంగారయ్య సూర్యాపేట మరియు యాదాద్రి జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్ సోంబాబు ముక్కెర్ల యాదయ్య, దామోదర్ , జె వి వి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, టాప్రా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజి రెడ్డి , జిల్లా కమిటీ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రపంచమంతా కమ్యూనిజం వైపు చూస్తోంది

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రపంచమంతా కమ్యూనిజం వైపు చూస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. గురువారం మండల పరిధిలోని శ్రీనివాసపురం సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలంలో శ్రీలంకలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మార్క్సిస్టు నేత అమరకుమార దిసనాయకే గెలుపొందటం పెట్టుబడిదారీ దేశాలకు చెంపపెంట్టు అన్నారు. రానున్న కాలంలో దేశంలో మతతత్వం పోయి సెక్యులర్ రాజ్యం వస్తుందన్నారు. పార్టీ శాఖ మండల జిల్లా రాష్ట్ర ఆల్ ఇండియా మహాసభలు జరిగే కాలమని ఈ కాలంలో శాఖాలలో మూడు సంవత్సరాలుగా జరిగిన పార్టీ కృషి నిర్మాణం చర్చించుకొని భవిష్యత్తు కర్తవ్యాలు నిర్ణయించుకొని ముందుకు పోతున్నామన్నారు. అందులో భాగంగా జిల్లాలో శాఖ మహాసభలు ముమ్మరంగా జరుగుతున్నాయి అన్నారు. పార్టీ పెరుగుదలకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. నరసింహాచారిని తిరిగి ఏకంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శ్రీరామ్, మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనరసింహాశాఖ సభ్యులు, తంగేళ్ల గోపరాజు, వెంకట్రెడ్డి నారాయణరెడ్డి, శాఖమూరి, శేషగిరిరావు, పారుపల్లి శీను, శాఖమూరి శశికళ, బంధు వెంకటేశ్వర్లు, పాలేబోయిన సురేష్, కుక్కడపు వెంకటేశ్వర్లు, కట్ట చిన్న గోపాలరావు, బిందు, చిట్టెమ్మ, కుమార్, వెంగల్రెడ్డి, మట్టారెడ్డి పాల్గొన్నారు.




## వెస్ట్‌జోన్ ప్రి రిపబ్లిక్ పరేడ్‌కు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికలు

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

భారత ప్రభుత్వ క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో నిర్వహించే వెస్ట్ జోన్ ప్రి రిపబ్లిక్ పరేడ్ 2024 ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపికలను ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు రీజనల్ డైరెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపికలు చేయబడతాయని గురువారం ఒక ప్రకటనలో డాక్టర్ మద్దిలేటి పసుల తెలిపారు. ఎంజియూ పరిధిలో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారులు ఈ ఎంపికలకు రావాలని తెలిపారు. ఈ వచ్చే వాలంటీర్లకు రన్నింగ్, పరేడ్, భాషా పరిజ్ఞానము, సాంస్కృత పరిజ్ఞానము అంశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎంపీకలకు వచ్చే వాలంటీర్లు ఆయా కళాశాల నుంచి గుర్తింపు కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్ , స్పెషల్ క్యాంప్ సర్టిఫికెట్ తీసుకొని హాజరు కావాలని తెలిపారు.

## విద్యతాత్వికత ఆకలింపు ఆచరణలే...
# ఉన్నతవిద్యాప్రమాణాలకు దిక్సూచి

- మాజీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య వెంకయ్య

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నలగొండ



విద్య తాత్వికత ఆకలింపు, ఆచరణలే ఉన్నత విద్య ప్రమాణాలకు దిక్సూచి అని కృష్ణ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వెంకయ్య పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అధ్యక్షతన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఆడిట్ సెల్, క్రిస్ప్ సెంటర్ ఫర్ రిసర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఒకరోజు వర్క్ షాప్ లో ఉన్నత విద్య ప్రమాణాల దోహదానికి ఉపకరించే పలు అంశాలపై వక్తలు ప్రసంగించారు.కృష్ణ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య వెంకయ్య మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత , సామాజిక అవసరాల దృశ్య విద్యా ప్రణాళికలు, బోధన పద్ధతుల్లో సైతం మార్పు రావాల్సిన అవసరం ఉంది అన్నారు. విద్య యొక్క తాత్విక భూమిక దిక్సూచిగా నాణ్యత ప్రమాణాల పెంపునకు ముందుకు సాగాలని సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులుగా సేవలందించి, పదవి విరమణ అనంతరం ఉన్నత విద్యకు తమ అనుభవాలను జోడించేందుకు స్వచ్ఛందంగా ఏర్పడిన సమూహం క్రిస్ప్ అని డా కె రమ తెలిపారు. వారు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలలో ఉన్నత ప్రమాణాల పెంపునకు , అక్రిడిషన్ , పరిశోధనలలో తమ వంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు. డేటా మేనేజ్మెంట్ ఫర్ అసెస్మెంట్ అండ్ అక్రిడిసన్ అంశాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ సిఓఐ ఆచార్య లక్ష్మీపతిరావు ప్రసంగించారు. అక్రిడిషన్ గుర్తింపు పొందు మార్గాలకు డాటా మరియు కళాశాల యొక్క విధానాలు ప్రణాళికలు కీలక పాత్ర పోషించనున్నాయని రమ వివరించారు. కార్యక్రమంలో ఓఎస్డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఐక్యుఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా ప్రశాంతి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ప్రతినిధులు సుధీర్ మరియు సవీన్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్ లు మారం వెంకటరమణారెడ్డి, సుధారాణి అరుణప్రియ, ప్రేమ్ సాగర్, ఎంజియూ పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్ లు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రూ.867 లకే వంటగ్యాస్ సిలిండర్లు డోర్ డెలివరీ చేయాలి

నవతెలంగాణ-గుండాల



ఎమ్మార్పీ ధర రూ.867 లకే 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్ వినియోగదారులకు డోర్ డెలివరీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పెద్దపడిశాల గ్రామ శాఖ మహాసభల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వ ం ం డ ల ం ల ని వి ని యొ గ దా ర ం ల క ం ఇండియన్,భారత్ గ్యాస్ ఏజెన్సీలు ఒక్కొక్క 14.2కిలోల వంటగ్యాస్ సిలిండర్లను రూ.867 డోర్ డెలివరీ చేయాల్సి ఉండగా రూ.30 నుండి 50 రూపాయలు వరకు అదనంగా వసూలు చేస్తూ రూ.920లకు విక్రయిస్తున్నారని ఆరోపించారు.యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఒక లక్షా 16 వేల గ్యాస్ కనెక్షన్లు ఉండగా గుండాల మండలంలో శివ బాలాజీ భారత్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో 5300 కనెక్షన్లు,మోత్కూర్ సివిల్ సప్లయి,ఇతర గ్యాస్ ఏజెన్సీల ద్వారా మరికొన్ని గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు.గ్యాస్ ఏజెన్సీ గోదాముల వద్ద 870 రూపాయలకు విక్రయిస్తుండగా డీలర్ల ఆదేశాల మేరకు డోర్ డెలివరీ పేరుతో వినియోగదారుల నుండి అదనంగా రూ.50లు వసూలు చేస్తున్నారని వివరించారు.డోర్ డెలివరీ చేసే డెలివరీ బాయ్ లకు గ్యాస్ ఏజెన్సీ నుండి ఎలాంటి జీతభత్యాలు ఇవ్వడం లేదన్నారు.అధిక ధరలకు వంట గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తున్నారనే విషయం బహిరంగ రహస్యం అయినప్పటికీ యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు సివిల్ సప్లై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సప్లై చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజల హామీ అమలు చేయకపోగా అధికధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండలకమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,మల్లెబోయిన బాలయ్య,మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, శాఖాపురం యాకన్న, లింగయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలి




- కోవ్వొత్తులతో అమరులకు నివాళులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో లఖీంపూర్ ఘటనలో అమరులైన రైతులకు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కోవొత్తులతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాట సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. అమరులైన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. ఆ చట్టాలను పుర్తిగా రద్దుచేయాలన్నారు.హామీలు అమలు అయ్యేంత వరకు రైతు ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సత్యనారాయణరావు, గోవింద్‌రెడ్డి, కోటిరెడ్డి,రామకృష్ణ, రాజేష్, లింగానాయక్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న బెల్లం, పట్టిక స్వాధీనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో చింతలపాలెం మండలం కొత్తగూడెం తండాకు చెందిన గుగులోతు తులసి రామ్ తన ఆటోపై 2.80 క్వింటాల బెల్లం 10 కేజీల పట్టిక తరలిస్తుండగా దొండపాడు వద్ద వాహనం సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా ఎర్రగుంట తండాకు చెందిన ధరావత్ చంటి తన ద్విచక్ర వాహనంపై 80 కిలోల బెల్లం 10 కిలోల పట్టిక తరలిస్తుండగా దొండపాడు వద్ద వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలియజేశారు. సారా తయారు చేసే వారి పట్ల అందుకు సహకరిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై దివ్య, సిబ్బంది రుక్మారెడ్డి ధనుంజయ్ జయరాజు నవీన్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండ కమిషనరేట్ పరిధిలో డీజే వినియోగంపై నిషేధం

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఊరేగింపుల్లో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్,బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే బీఎన్ఎస్ 223, 280, 292, 293, 324, బీఎన్ఎస్ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ వెల్లడించారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేండ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఈ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాచకొండ పరిధిలోని అన్ని జోన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. ప్రజలకు, విధుల్లో ఉండే అధికారులకు కలుగుతున్న ఇబ్బందులు, తలెత్తున్న సమస్యలను విశ్లేషించి అందరీ అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నామని వివరించారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-చౌటుప్పల్

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ బాలత్రిపురసుందరిదేవి అవతారంలో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం-లత దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ల మురళి-సంధ్య దంపతులు, మొగుదాల రమేశ్‌గౌడ్-సాహితి దంపతులు, కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, బొడిగె బాలకృష్ణగౌడ్, సామిడి రాఘవరెడ్డి, పోలోజు శ్రీనివాస్-శ్రీలత దంపతులు, బొబ్బిళ్ల శ్రీరాములు, ఉడుగు మల్లేశ్‌గౌడ్, ఉప్పల కృష్ణ, ఉడుగు రమేశ్, కాసుల వెంకటేశం, వీరమల్ల యాదయ్య పాల్గొన్నారు.

## చిలక ప్రవీణ్ పరామర్శించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ నాయకుల దాడికి గురైన జర్నలిస్టు చిలక ప్రవీణ్ హైదరాబాద్ సోమాజిగూడ లో యశోద హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్‌రెడ్డి, ఆలేరు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్యగౌడ్ , గాదరి కిశోర్‌కుమార్ గురువారం పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ నాయకుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులు సరికావని, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## డీజే వినియోగంపై నిషేధం

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారని రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు గురువారం ఆయన మీడియాకు వివరాలు చెప్పారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే బీఎన్ఎస్ 223, 280, 292, 293, 324, బీఎన్ఎస్ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామనివెల్లడించారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రతిష్టంచిన విగ్రహం శాలిగౌరారం గ్రామ పురోహితులు రామడుగు వెంకట్రామశర్మ పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో విగ్రహ దాత బుడిగె కార్తీక్ తల్లిదండ్రులు లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు-నాగమణి దంపతులు, భవాని మాలా ధరులు పుల్లారి దేవేందర్, కర్నాటి సత్తయ్య నిమ్మల శంకర్, చిత్తలూరి సాయి భార్గవ్, చిత్తలూరి సంతోష్, గుండ్ల శివమణి పాల్గొన్నారు.

## గురువన్నపేట బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వవిప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



జనగామ నియోజకవర్గం కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచార కేసుకు సంబంధించిన, బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం ఎమ్మెల్సీ,రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం, కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశంలతో కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు.ముందుగా సిద్ధిపేట పోలీస్ కమిషనర్‌ను కలిసి దీనికి కారణమైన నిందితున్ని చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు. బాధ,ఆవేశంతో ఇంటివద్ద ఉద్రిక్తత నెలకొన్న సందర్భంలో బాలికకు సంబంధించిన పలువురు కుటుంబ సభ్యులు గ్రామస్తులపై నమోదు చేసిన కేసును వెనక్కు తీసుకోవాలని సీపీకి సూచించారు.

## సేఫ్టీ మోకులను వినియోగించుకోవాలి


నవతెలంగాణ-చండూరు

సేఫ్టీ మోకులను ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలని చండూరు ఎక్సైజ్ ఎస్సై స్వాతి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిజెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలోసేఫ్టీ మోకులపైగీత కార్మికులకుశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేఫ్టీ మోకులు వినియోగించడం వలన ప్రతి గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కేటప్పుడు ప్రమాదం నుండి రక్షణ పొందవచ్చనివారు తెలిపారు. గీత కార్మిక వృత్తిచాలా ప్రమాదకరమైనది. గీత కార్మికుడికి కాటమయ్య రక్షణకవచం చాలా అవసరమని ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలనివారు తెలిపారు. సేఫ్టీ మోకులు లేకపోవడం వలన చాలామంది గీత కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ గీత కార్మికుల కోసం సేఫ్టీ మోకులపై తీసుకున్న నిర్ణయాన్ని గీత కార్మికులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ అధికారులు సైదులు, శ్రీను కుమార్, నల్లగొండ టీం ట్రైనర్స్ కాసాని సత్తయ్య, సైదులు, శంకరయ్య, గీత పని వారలసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శంకరయ్య, ఎక్సైజ్ అధికారి ప్రభాకర్ గీత కార్మికులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణంపై డీపీఓ విచారణ

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీలోని కురుమేడు గ్రామ రెవెన్యూ శివారులోని 173ఆ సర్వే నెంబర్‌లో గల భూమిలో సదరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కల్యాణ్‌నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం డీపీవో మురళి విచారణ చేపట్టారు. ఫంక్షన్ హాల్ నిర్మించే క్రమంలో గ్రామపంచాయతీ అనుమతితో పాటు నాలా ఫర్మిషేషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేశారని డీపీఓ కు కల్యాణ్‌నాయక్ వివరించారు. ఈ సందర్భంగా డీపీఓ మురళి మాట్లాడుతూ...నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎనిమిది గంటల భూమి ఎవరికి రిజిస్ట్రేషన్ చేయకుండా తన భూమిని ఇలా ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తారని కల్యాణ్‌నాయక్ ప్రశ్నించారు.ఇరు వర్గాల ద్వారా ఉన్న భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకొని అసలు పర్మిషన్లు ఎలా వచ్చాయి... ఎవరు ఇచ్చారు.. ఎవరి భూమి ఎవరు ఆక్రమించుకున్నారనే విషయం లో కలెక్టర్ నిర్ణయం మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రంలో డీఎల్‌పీఓ రాఘవరావు,ఇన్‌చార్జి ఎంపీఓ మల్లికార్జున్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, తిరుపతిగౌడ్, నిరంజన్, గ్రామ పెద్దలు గాదరి జంగయ్య, అనంతల మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | అక్టోబర్ 04, 2024 | www.navatelangana.com

## మనస్థాపంతో యువకుడు మృతి

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**

మనస్థాపం చెంది యువకుడు మృతి చెందిన సంఘటన పోచంపల్లి పురపాలకకేంద్రంలో చోటుచేసుకుంది.ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...పోచంపల్లి మండలంలోని, గాంధీనగర్ నివాసి అయిన చిలుక శ్రీకాంత్(22) వృత్తి: ప్రైవేట్ జాబ్, శ్రీకాంత్. తన మేన మామ కూతురిని ప్రేమించాడు. తాను ప్రేమించిన అమ్మాయి కుటుంబసభ్యులు తన ప్రేమ వివాహం ఒప్పుకుంటారో లేదోనని మనస్థావం చెంది బుధవారం రాత్రి ఇంట్లో వారు బయట బతుకమ్మ ఆడుతుండగా సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు.గురువారం మృతుని అన్న చిలుక శివ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## 20వ వార్డులో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

**నవతెలంగాణ-దేవరకొండ**



దేవరకొండ పురపాలక సంఘం ఫ్యామిలీ డిజిటల్ కార్డు కొరకు (పైలట్ ప్రాజెక్ట్) క్రింద ఎంపిక చేసిన 20వ వార్డులో గురువారం సర్వే చేపట్టినట్లు ఆర్డీఓ శ్రీరాములు తెలిపారు. సర్వేలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. గురువారం నుండి సోమవారం వరకు 5 రోజులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వేను రెండు టీమ్‌లుగా ఏర్పాటు చేసి ప్రతి రోజు 30 ఇండ్లను కవర్ చేసి సర్వే చేయడం జరుగుతుందన్నారు. 20 వ వార్డు ప్రజలు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించవలసినదిగా కోరారు.ఈ సర్వే లో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, తహసీల్దార్ సంతోష్ కిరణ్ , మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగ పూట పస్తులే...

- మూడు నెలలుగా అందని వేతనాలు
- ఆర్థిక ఇబ్బందుల్లో పంచాయతీ కార్మికులు

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**



**స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ పేరుతో ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులతో పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని రకాల పనులను చేయించుకుంటున్నారు. కానీ వారికి నెలకు అందాల్సిన వేతనాలు ప్రతినెలా అందకపోవడంతో పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.**

**జిల్లావ్యాప్తంగా 2000పై చిలుకు కార్మికులు...**

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 421 గ్రామపంచాయతీలలో ఆన్లైన్లో 1760 మంది పనిచేస్తుండగా, ఇటీవల కాలంలో అనగా రెండు మూడు సంవత్సరాలుగా 300 పై చిలుకు మంది నూతనంగా విధుల్లో చేరారు. మొత్తంగా రెండు వేల పైచిలుకు కార్మికులు గ్రామాలలో పంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. కాగా వీరికి అందాల్సిన వేతనాలు మూడు నెలలు అందకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పండుగ పూట పస్తులే...**

దసరా దక్షిణ భారతదేశంలో ఘనంగా నిర్వహించుకుంటారు. నూతన వస్త్రాలను ధరించి పెద్ద ఎత్తున పండుగ నిర్వహించుకుంటారు. గ్రామపంచాయతీ కార్మికులు ఇంటి సామాగ్రి తమ కుటుంబ సభ్యులకు దుస్తులు కొనుగోలు చేయడానికి నెలసరి వేతనాలు అందకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా సెప్టెంబర్ 28వ తేదీన సిఐటి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు అందించాలని పంచాయతీ కార్మికులు కోరుతున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 160.13 లక్షల నిధులు మంజూరు చేసినట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాకు రూ.1.85 కోట్లు మంజూరయ్యాయి.

**గ్రామపంచాయతీ కార్మికుల అకౌంట్‌లో జీతాలు వేయాలి**

**గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి**



సుమారుగా రెండు నెలల నుంచి ఆరు నెలల వరకు పంచాయతీ కార్మికులు నెలసరి వేతనాలు అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

**అరకొర వేతనాలను ఆపడం సరికాదు**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**



గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించే నెలసరి అరకుర వేతనాలను సరైన సమయంలో చెల్లించకుండా నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో వారి పూట ఎట్లా గడుస్తుంది.పండుగ పూట పంచాయతీ కార్మికులు వారి కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు, దుస్తులు కొనలేని పరిస్థితిలో ఉన్నారు.ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలి.

# లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి సలీం

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**



గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే స్వాధీనపరచాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి మాన్యంచెల్కలో నిర్వహించిన సీపీఐ(ఎం) శాఖ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. 2017లో రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ పట్టణానికి 552 ఇండ్లు నిర్మాణం చేపట్టారని తెలిపారు. డ్రయినేజీ, విద్యుత్తు, మంచినీటి సదుపాయం, అంతర్గత రోడ్ల నిర్మాణం లేకపోవడంతో లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసినప్పటికీ స్వాధీనం చేయడంలో విఫలమయిందని ఆరోపించారు. నిర్మాణం అసంపూర్తిగా ఉండడం వలన శిథిలావస్థకు చేరి ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే విధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించి విచారణ చేసి అర్హత కలిగిన పేదలను గుర్తించి వారిలో నుండి లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆ లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. లేనియెడల లబ్ధిదారులతో కలిసి ఆక్రమించుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి కుటుంబానికి 120 గజాల స్థలం ఇచ్చి కేంద్రం రూ.5 లక్షలు, రాష్ట్రం రూ.5 లక్షలు నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు సీపీఐ(ఎం) అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరికి, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ బట్టాచార్యకి, సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ, అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా సీతా వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ఎస్ కె. లతీఫ్ యం డి. సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని వెదజల్లే సిమెంట్ ఫ్యాక్టరీ మాకొద్దు

- రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షాల నాయకులు

**నవతెలంగాణ-రామన్నపేట**



రామన్నపేట ప్రాంతంలో దాని పరిసర గ్రామాలలో కాలుష్యం వెదజల్లే ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటాం, ఆ ఫ్యాక్టరీ మా ప్రాంతంలో వద్దంటూ సీపీఐ(ఎం) ధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన అఖిలపక్షాల సమావేశంలో అఖిలపక్షాల నాయకులు ముక్తకంఠంతో తేల్చిచెప్పారు.రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష పార్టీల నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.నాయకులు జల్లెల్ల పెంటయ్య సమన్వయకర్తగా వ్యవహరించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడారు.రామన్నపేటలో ఏర్పాటు చేయనున్న ఆదాని అంబుజా కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని, కాలుష్య కారకమైన పరిశ్రమలను నిర్మిస్తే ఉపేక్షించేది లేదన్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, బీజేపీమండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, సీపీమండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహ మాట్లాడుతూ రామన్నపేట ప్రాంత గ్రామాలను, పర్యావరణాన్ని, ప్రజారోగ్యాన్ని ధ్వంసం చేసే ఆదాని అంబుజా సిమెంటు పరిశ్రమను గ్రామాల్లో ప్రజలు ప్రతిఘటించాలని కోరారు. ఇప్పటికే మూసి కాలుష్యంతో, ఫ్లోరైడ్ నీటితో ప్రజారోగ్యం దెబ్బతింటున్న తరుణంలో సిమెంటు పరిశ్రమ ఏర్పాటు చేయడంతో భవిష్యత్ అంధకారంగా మారుతుందని, పర్యావరణం ధ్వంసం అవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రై పోర్ట్ ఏర్పాటు చేస్తామని రైతులను నమ్మించి భూములు కొనుగోలు చేసి ఇప్పుడు కాలుష్య పరిశ్రమను ఏర్పాటు చేయడం సరికాదని వారు పరారోపించారు. ఈనెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణని రాజకీయాలకతీతంగా అన్నిపక్షాలు, విద్యావంతులు, మేధావులు, గ్రామాల ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. పరిశ్రమను వ్యతిరేకిస్తూ దశలవారీగా ఉద్యమ కార్యాచరణ రూపొందించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఫజల్, బీఎస్పీ నాయకులు గూని రాజు, డీఎస్పీ నాయకులు నకరికంటి నరేందర్, గోదాసు పృథ్వీరాజ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, అఖిలపక్షాల నాయకులు మహమ్మద్ జమీరుద్దీన్, అప్పం లక్ష్మీనర్సు, మేడి రవిచంద్ర, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, మామిడి వెంకటరెడ్డి, కందుల హనుమంతు, ఎండి రెహాన్, పున్న వెంకటేశం, గురిజాలఅంజిరెడ్డి, రాపోలు రాజశేఖర్, భావండ్లపల్లి బాలరాజు, గన్నెబోయిన విజయభాస్కర్, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR**
**AT : NALGONDA**
**File No.198 OF 2024**

Between:
M/S.Margadarsi Chit Fund Pvt.Ltd., Nalgonda Branch. Rep.by its Manager/Foreman. ....Disputant
AND
V.Suresh Babu & others ....Opponent

To
01.Mr.Vangapally Suresh Babu, S/o.Biksham, A/a:54 Years, Occ: S.G.Teacher,O/o.U.P.School pan dyanaik Thanda (V),Chivemla (M), Suryapet (Dist),R/o.H.No.1-1-457/8 ,Nehru Nagar Suryapet (Town & Dist),
02. Mr.Arukala Sreenu,S/o.Basava iah,A/a:48 Years,Occ:S.G.Teacher, O/o.Primary School Imampet (Vi&M),Surypet (Dist),R/o.H.No. 15-87,V.T.Colony Nakrekal (Vi & M),Nalgonda (Dist),
03. Mr.Vangapalli Ramesh,S/o.Bik sham,A/a:56 Years,Occ:School Assi stant (English),O/o.ZPHS Nu thankal (Vi & M),Suryapet (Dist), Flat No. 304,Sri Sainath APSRTC Vidya Nagar Suryapet (Town & Dist).
04.Mr.Sharvirala Naveen Kumar S/o.Yagaiah,A/a:39 Years, Occ: Busi ness,Prop.Of SriVenkata Maru thi Agencies,FMCG Distributor J.J.Nagar Suryapet (Town & Dist), R/o.H.No.1-1-183/4/2/1/A,J.J.Nagar Suryapet (Town & Dist),
05. Mr.Deverashetty Sridhar,S/o. Ke shavulu,A/a:48Years,Occ:Business,Pr op.Of Sai Someshwara Kiranam Nir mala Hospital Road Suryapet (Town & Dist),R/o. H.No. 1-2-272 Nirmala Hospital Road Suryapet (Town & Dist). ...Opponents.

Whereas the above named peti tion er has made an application for refer ence of the dispute with regard to non payment of subscription U/S 32 of Chit Fund Act 1982 and Demand for con solidated payment of future subscrip tions with interest U/S 33 of Chit Fund Act 1982 for the chit Series LT06X NG Ticket No.32 which was sanctioned bear ing priorsanction Order No 333/ 2017.On 30-08-2017,to be exam ined under the provisions of sec tion 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed claim is Rs.1,34,522-00

You are hereby directed to appear before the Registrar of Chits/ Arbitra tor, Ramagiri, Nalgo nda in person duly On Dt.9-10-2024 at 11.00 A.M., to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appea rance is made on the above men tioned date and time and no counter is filed, the case will be dis posed on its merits as exparte.

Given under my hand and the seal of this Office on the 21st day of August 2024

**DY.REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA**

**BEFORE THE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR**
**AT : NALGONDA**
**File No. 201 OF 2024**

Between:
M/S.Margadarsi Chit Fund Ltd., Nalgonda Branch.Rep.by its Manager/Foreman. ....Disputant
AND
B.Yadaiah & others ....Opponents

To
01.Mr.Burugu Yadaiah,S/o.Anjaiah, A/a:48 Years,Occ:Busines ,Prop: Stylish Mens ware Shop NoSs. 136.137.SPT Market Nalgonda (Dist) ,R/O.H.No.2-35,Kurumarthy(V),Katta ngur (M),Nalgonda (Dist).
02.Mr.Pullemla Shiva Goud ,S/o. Yadaiah,A/a:37 Years, Occ:Sorting Assistant O/o.S.R.O. RMSZ Division Nalgonda (Dist).R/o.H.No.6-6-352, Ravindra Nagar Nalgonda (Town& Dist).
03.Mr.Vanama Ravindar,S/o. Umma iah, A/a: 61years, Occ: Business, Prop: SriRavindra Textiles, Shop No.2.Padmajyothi Commercial Comp lex Ramagiri Nalgond (Dist),R/o.H.No. 6-2-1087/ 24,Thirumala Nagar Colony Nalgo nda (Town & Dist).
04. Mr.Chittipaka Ravi,S/o.Lingaiah ,A/a:36 Years,Occ:Junior Assistant O/o.12ThBN.T.S.S.P. Anneparthy (V),Nalgonda (Dist),R/o.H.No.2-32. Opp: Raghuram Talkies Thippa rthy Road Nakrekal (M & Vi),Nal gonda (Dist).
05.Ms.BuruguLalitha,W/o.Yadaiah,A/ a:40 Years,Occ: House Wife,R/o. H.No.235,Kurmarthy(V), Kattangur (M),Nalgonda (Dist).

Whereas the above named petition er has made an application for refer ence of the dispute with regard to non payment of subscription U/S 32 of Chit Fund Act 1982 and Demand for con solidated payment of future subscrip tions with interest U/S 33 of Chit Fund Act 1982 for the chit Series LT006XNG Ticket No.08 which was sanctioned bearing prior sanction Order No.333/2018 On 30-08-2017, to be examined under the provisions of section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed claim is Rs.52,130-00

You are hereby directed to appear before the Registrar of Chits/Arbi tra tor, Ramagiri, Nalgonda in person duly On Dt.09-10-2024 at 11.00 A.M., to show cause why the application should not be complied with that we may cause for to be done.Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and the seal of this Office on the 21st day of Aug ust 2024

**DY.REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA**

**BEFORE THE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR**
**AT : NALGONDA**
**File No. 199 OF 2024**

Between:
M/S.Margadarsi Chit Fund Pvt.Ltd., Nalgonda Branch.Rep.by its Manager/Foreman. ....Disputant
AND
M.Raj Kumar & others ....Opponents

To
01.Mr.Mainam Raj Kumar S/o M.Laks hminarayana,A/a:41Years,Occ:Police Constable,O/o.Traffic Police Station, Miryalaguda(M),Nalgonda (Dist), R/o. H.No.5-47,Thakalapadu (Vi) Miryala guda (M), Nalgonda (Dist).
02.Mr.Dhanavath Laloji S/o D Saida ,A/a:40Years,Occ:School Assistant (Maths),O/o: GovtHigh School,Mirya laguda (M) Nalgonda (Dist),R/o.H.No. 7-62, T.K Thanda (V) Miryalaguda (M), Nalgoda(Dist).
03. Mr.Shaik Niranjan S/o SK Galib, A/a 50 Years,Occ:School Assistant O/o:ZPHS,Thadakamalla (Vi), Miryala guda (M) Nalgonda (Dist).R/o.H.No LIG.1-151,Housing Board Colony, Miryalaguda (V & M),Nalgonda (Dist).
04.Mr.Kota Sathish,S/o.Rama Murthy ,A/a:38 Years,Occ:Secondary Grade Teacher,O/o: M.P.P.S. Medavaram (V),Nereducharla(M) Suryapet(Dist). R/o.H.No.11.13,Chikatigudem (V), Kethapalli(M), Nalgonda (Dist).
05. Mr.Boora Ramesh Babu, S/o. B.Narayana,A/a:35Years,Occ:Police Constable, O/o:1Town Police Station, Miryalaguda(M) Nalgonda(Dist). R/o. H.No.2-40,Duggepally(Vi), Thripura ram (M),Nalgonda (Dist).

Whereas the above named petition er has made an application for refe rence of the dispute with regard to non payment of subscription U/S 32 Yof Chit Fund Act 1982 and Demand for consolidated payment of future sub scriptions with interest U/S 33 of Chit Fund Act 1982 for the chit Series LT006XNG Ticket No.33 which was sanctioned bearing prior sanction Order No.333/2017 On 30-08-2017, to be examined under the provisions of section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed claim is Rs.1,90,049-00

You are hereby directed to appear before the Registrar of Chits/ Arbitr ator, Ramagiri, Nalgonda in person duly On Dt.09-10-2024 at 11.00 A.M., to show cause why the application should not be complied with that we may cause for to be done.Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and the seal of this Office on the 21st day of August 2024

**DY.REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA**

**BEFORE THE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR**
**AT: NALGONDA**
**File No. 200 OF 2024**

Between:
M/S.Margadarsi Chit Fund Ltd., Nalgonda Branch. Rep.by its Manager/Foreman. ....Disputant
AND
K.Rahu & others ....Opponents

03. Ms.Vadthya Ravi Prasad,S/o.Valk Naik ,A/a:39 years,Occ:Civil Asst Surgeon (SPL) C.H.C Devarako nda.O/o.Dist T.B Control officer Nalgonda.R/o.H.No.4-11-517/16, Kankadurga Colony,D.V.K Road, Nalgonda (Town & Dist).
04. Ms.Karamtoth Lavanya Kumari, W/o.V.Ravi Prasad,A/a:32 Years,Occ: Dental Asst Surgeon O/o.E.H.S Nalgo nda.R/o.H.No.4-11-517/16, Kankadurga Colony,D.V.K Road, Nalgonda (Town &Dist).
05. Ms.Syed Safia Begum,W/o. Md.Osman Khan,A/a:45 Years,Occ: School Asst,(Hindi), O/o.Z.P.H.S (G), Ramannapet (Vi & M),Yadadri Bhon giri (Dist).R/o.Survey No.1554, Beside Indiramma Colony,Near R.TO Office, Arjalabavi,Nalgonda (Town & Dist)

Whereas the above named petition er has made an application for refer ence of the dispute with regard to non payment of subscription U/S 32 of Chit Fund Act 1982 and Demand for con solidated payment of future subscrip tions with interest U/S 33 of Chit Fund Act 1982 for the chit Series LT004D NG Ticket No.07 which was sanc tioned bearing prior sanction Order No.336/2018 On 29-12-2018, to be examined under the provisions of sec tion 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed claim is Rs.12,39,660-00

You are hereby directed to appear before the Registrar of Chits/Arbitra tor, Ramagiri, Nalgonda in person duly On Dt. 09-10-2024 at 11.00 A.M., to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appea rance is made on the above men tioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

Given under my hand and the seal of this Office on the 21st day of August 2024

**DY.REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA**

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన దోతి యాదయ్య తండ్రి: అచ్చయ్య గ్రా॥ కురంపల్లి, మం॥ కనగల్, జిల్లా నల్లగొండ గారు మామిళ్ళగూడెం H/o నల్లగొండ గోకుల్ బి.ఇడి. కాలేజి దగ్గర సర్వే నెం.615 నందు ప్లాట్ నెం.159/A & 158 గల ఇంటి ప్లాట్‌ను రిజిష్టర్ సేల్‌డీడ్ ద్వారా (డాక్యుమెంట్ నెం.2723/2010) కొనుగోలు చేసి యుండిరి. ఇట్టి దస్తావేజు లింక్ డాక్యుమెంట్ నెం.3072/1990 గలది నల్లగొండలోని రామగిరి ఏరియాలో ప్రయాణిస్తుండగా పోయినది. ఇట్టి డాక్యుమెంట్ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌లో ఇవ్వగలరు. అదే విధముగా ఇట్టి ప్లాట్‌ను మామిళ్ళ రామానుజరెడ్డికి అమ్ముటకు ప్రయత్నిస్తున్నారు, కావున ఈ క్రింద తెలియజేసిన షెడ్యూలు ప్లాట్‌కు సంబంధించి ఎవరికైన ఏ విధమైన అభ్యంతరములు ఉన్నచో 7 రోజుల లోపు ఈ క్రింది అడ్రస్‌లో తెలియజేయ గలరు.

**షెడ్యూల్ ఆస్తి వివరములు: ఉత్తరం:** 30 ఫీట్ల రోడ్డు, **దక్షిణం:** అమ్మకందారుని ప్లాటు, **తూర్పు:** ప్లాట్ నెం.157, **పడమర:** ప్లాట్ నెం.159/B.

**K.V.PRASAD** Advocate
H.No.6-2-463/3,
SLN Swamy Colony, Nalgonda.
Cell:9849015066.

స్థలం: నల్లగొండ
తేది: 03.10.2024.

**సర్టిఫికేట్స్ పోయినవి**

**E.రమాదేవి భర్త: చిరంజీవి,R/o. శాంతి నగర్, మిర్యాలగూడకు చెందిన ఇంటర్మీడియట్ మెమో నెం.1594247 గలది మరియు స్టడీ కండక్ట్ సర్టిఫికేట్స్ ఇంటి నుండి ఆటోలో బస్టాండ్‌కు వెళ్తుండగా పోయినవి. దొరికినవారు సెల్: 9704085707,9100235707 కు తెలియజేయగలరు.**


## కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజాసమస్యల పరిష్కారం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్

**నవతెలంగాణ-చిట్యాల**



రైతులు, కార్మికుల, కష్టజీవుల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులు బలపడాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం ఎలికట్టె, ఉరుమడ్ల గ్రామాలలో గురువారం నిర్వహించిన సీపీఐ(ఎం) గ్రామ శాఖల మహాసభలకు ఆయన హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో పనిచేస్తారని చెప్పారు. చిట్యాల మండలం ఎలికట్టె నుండి మునుగోడు వరకు పది కిలోమీటర్ల మేర బి టీ రోడ్డు వేసి ప్రజల రవాణాకు సౌకర్యం కల్పించాలని కోరారు. పెర్కా శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు ఐతరాజు నర్సింహ, ఉయ్యాల సత్తయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు బెలిజ మల్లయ్య, గోపగోని వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం ఎలికట్టె పార్టీ శాఖ కార్యదర్శిగా గోపగోని వెంకన్న, సహాయ కార్యదర్శి గా పెర్కా శంకరయ్య ఉరుమడ్ల గ్రామ శాఖ కార్యదర్శిగా బెలిజ మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-దేవరకొండ**



దేవరకొండ పట్టణం డిండి రోడ్డులో గల గ్రీన్‌దాబాలో పనిచేస్తున్న అంకూరి భిక్షమయ్య(38) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సీఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం ..దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామానికి చెందిన భిక్షమయ్య కొన్నేండ్లుగా దాబాలో పనిచేస్తున్నాడు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా దాబా మూశారు. గురువారం దాబా నిర్వాహకులు చూడగా ముఖం,తల పై గాయాలు, రక్తం మరకలు ఉండడం చూసి భిక్షమయ్య మృతి చెందాడని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి



**నవతెలంగాణ-మిర్యాలగూడ**

రాష్టంలో యువజన కాంగ్రెస్ ద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అభ్యర్థి మిట్టపల్లి వెంకటేష్ అన్నారు. యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన ఉదయ్‌బాను చిబ్‌ను గురువారం ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.యువజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేసి కాంగ్రెస్‌ను పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా తమ వంతు సహకారం అందిస్తానని తెలిపినట్లు చెప్పారు.

## బాధ్యతతో పని చేసినప్పుడే గుర్తింపు

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**



సమస్యలపై అధికారులు బాధ్యతతో పని చేసినప్పుడే వారికి సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు బదిలీపై చండూరుకు వెళ్తున్న ఎంపీడీవో రాంరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీడీవో రాంరెడ్డి మండల పరిధిలోని గ్రామాలలో ప్రజలకు సమస్యలను తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యే దిశగా పనిచేశారన్నారు.ప్రతి అధికారి కూడా బాధ్యతతో పనిచేస్తే అక్కడ వారికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. వీరి స్థానంలో కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజురెడ్డి బాధ్యతలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ సీవీఎస్.రావు, ఏపీఓ రామచంద్రనాయక్, ఈసీ రాజు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఫ్రెష్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే



**నవతెలంగాణ-మిర్యాలగూడ**

మండలంలోని రుద్రారం గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ సర్వేను గురువారం ఎంపీడీఓ శేషగిరిశర్మ ప్రారంభించారు. గ్రామంలో 188 కార్డులు ఉనట్లు తెలిపారు.ఎంపీడీవో అధికారిగా జూనియర్ అసిస్టెంట్ జమిల్ పాషా వేణుగోపాల్, సభ్యులుగా పంచాయతీ కార్యదర్శి, సైదులు, మండల పంచాయతీ మాతంగి రమేష్ ఒక టీంగా రెండవ టీం అధికారి షహబాద్ సీనియర్ అసిస్టెంట్ తిరుమలేష్ జూనియర్ నాయకులు శ్రవణ్ పంచాయతీ కార్యదర్శి కలిసి ప్రతి ఇంటికి వెళ్లి డాటా సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఐదు రోజులలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి కుటుంబ సభ్యులు వారి పుట్టిన తేది, వయస్సు, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్ ధికారులకు తెలియజేయాలన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబ యజమానురాలు మహిళల పేరున జారీ చేయబడునని చెప్పారు. కుటుంబ సభ్యులు ఫొటో దిగాలన్నారు.

## యాదయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

**నవతెలంగాణ-చిట్యాల**



తాళ్ళవెళ్ళంల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ సభ్యులు దొడ్డి యాదయ్య(58) అకాల మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని, మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. చిట్యాల మండలం తాళ్ళవెళ్ళంల గ్రామంలో గురువారం యాదయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ యాదయ్య కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పని చేశారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహ, నకిరేకంటి రాములు, నాయకులు కట్ట వెంకటేశం, శాఖ కార్యదర్శి పామనుగుళ్ళ దశరథ, ఏర్పుల లక్ష్మమ్మ ,పర్వతాలు, దొడ్డి రామలింగం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల్లో పన్నులు పెంపు

**అభ్యంతరాలు ఉంటే తెలపండి: కమిషనర్ శ్రీనివాస్**

**నవతెలంగాణ-సూర్యాపేట**

సూర్యాపేటలో విలీనం కాబడిన 9 గ్రామ పంచాయితీలలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పన్నులు పెంచుకొనేందుకు నిర్ణయించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. విలీన గ్రామలైన దురాజ్‌పల్లి, దాసాయిగూడెం, రాయిని గూడెం, పిల్లల మర్రి, గాంధీనగర్, బీబీగూడెం, కుడ-కుడ, కుప్పిరెడ్డిగూడెం, ఖాసిం పేట, కుసుమ వారీగూడెంలలో ప్రస్తుతము వసూలు చేస్తూన్న ఇంటిపన్ను, నీటి బిల్లును పెంచేందుకు గాను కౌన్సిల్ అనుమతి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కావున ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభ్యంతరాలు 3 రోజులలోగా లిఖిత పూర్వకంగా మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.


# న్యాయవాదుల విధుల బహిష్కరణ



**నవతెలంగాణ-హుజూర్ నగర్**

హైదరాబాద్ నగరంలో నాంపల్లి కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఎంఏ ఖలీల్ పట్ల ఆ ప్రాంత పోలీసులు దురుసుగా ప్రవర్తించి భౌతిక దాడులకు పాల్పడడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ న్యాయవాదులు విధులను బహిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలన్నారు ఖాళీలు పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై కేసు నమోదు చేయాలన్నారు అనంతరం హుజూర్నగర్ రెండవ అదనపు జిల్లా ఇన్చార్జ్ న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి సీనియర్ సివిల్ జడ్జి శ్యాం కుమార్ జూనియర్ సివిల్ జడ్జ్ మారుతి ప్రసాద్ లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు నట్టే సత్యనారాయణ ఉప్పల గోపాలకృష్ణమూర్తి సిహెచ్ యాదగిరి సుంకరి ప్రదీప్తి కొట్టు సురేష్ మీసాల అంజయ్య రామ లక్ష్మారెడ్డి గోపీనాథ్ వి అంజయ్య నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతానికి గురై వ్యక్తి మృతి



**నవతెలంగాణ-చండూరు**

ప్రమాదవశాత్తు ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మెండువారిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అదే గ్రామానికి చెందిన మెండు మల్లారెడ్డి (42 ) సంవత్సరాలు, తన పొలం ప్రక్క చేల్కలో ట్రాన్స్‌ఫార్మర్‌ను రిపేర్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందినాడు. మృతుడి భార్య మెండు రమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాని శవ పరీక్ష నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై వెంకన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నాగమణి మృతదేహం వద్ద నివాళులు

**నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్**



మిర్యాలగూడ మండలం యుపిఎస్ ములకల కాల్వ ప్రధానోపాధ్యాయులు దుండిగల్ శ్రీనివాస్ సతీమణి దుండిగల్ నాగమణి అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పి ఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి అన్ని రకాలుగా పిఆర్టియు సంఘం అండగా ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్ పిఆర్టియు నాయకులు గుడిపాటి కోటయ్య, సుదర్శన్ రెడ్డి, చిమట మదార్, వెంకటేశ్వర్లు, షేక్ ఉస్మాన్, అశోక్ ,మందుల అశోక్, రాపోలు పరమేష్, వడ్డేపల్లి వెంకటేష్, నాగార్జున, సైదాచారి, కన్నబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం సేకరణకు పగడ్బందీ కార్యాచరణ రూపొందించాలి

- రైతులు సన్నధాన్యం పండించే విధంగా ప్రోత్సహించాలి
- కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు ధాన్యం సేకరణను పర్యవేక్షించాలి
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

2024-25 ఖరీఫ్ వరిధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని, వరిధాన్యం సేకరణలో సన్నబియ్యానికి అదనంగా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు, డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేతపై గురువారం ఆయన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, డిజిపి ఇతర ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తయారుచేయాలని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలీన్లు తేమ కొలిచే యంత్రాలు ఇతర అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఏరోజుకు ఆ రోజు ధాన్యం నాణ్యత పరీక్షించి రికార్డులో నమోదు చేయాలనీ తెలిపారు. వాతావరణ శాఖ నుంచి వచ్చే సూచనల ప్రకారం ఐకేపీ సెంటర్లలో రైతులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు విషయమై మాట్లాడుతూ 11,062 టీచర్ల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మాది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4 గంటలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దీనిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, రవాణా శాఖ ఎంవిఐ సోనీ ప్రియా, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# వామపక్ష, రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

- ఢిల్లీ రైతు ఉద్యమంలో అసువులుబాసిన అమరులకు నివాళి

**నవతెలంగాణ-కోదాడటౌన్**

స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో సంయుక్తా కిసాన్ మోర్చా (ఎస్కేఎం) పిలుపులో భాగంగా వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం లఖింపూర్ కేరి రైతు అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్కేయం జిల్లా కన్వీనర్ దొడ్డ వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. సరిగ్గా మూడేండ్ల క్రితం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లకింపూర్ కేర్ లో రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై కారుతో తొక్కించి కాల్పులు జరిపి ఏడుగురు రైతులు ఒక జర్నలిస్టు మృతికి కారణమైన, నాటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడిని కఠినంగా శిక్షించాలని, ఆ ఘటనలో చనిపోయిన వారికి అలాగే ఢిల్లీ రైతాంగ పోరాటంలో చనిపోయిన 750 మంది రైతు అమరవీరులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని అన్నారు, ఆ రైతు అమరవీరుల పోరాటం సాక్షిగా తక్షణమే ఆనాడు రైతు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, విద్యుత్ శక్తి సవరణ బిల్లును ఉపసంహరించాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని చట్టబద్ధత కల్పించాలని స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని తదితర అనేక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఆనాడు ఇచ్చినటువంటి హామీలు నేటి వరకు అమలు చేయలేదని, తక్షణమే పై డిమాండ్లను అమలు చేయాలని అన్నారు. అట్లాగే రైతు ఉద్యమంలో అశువులు బాసినటువంటి అమరవీరులందరికీ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీను, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహ రావు, సిఐటియు టౌన్ కార్యదర్శి ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు ప్రసాదు, కామల్ల రవి, దాసరి శ్రీను, గోపి, నరేష్, చరణ్, శ్రీను పాల్గొన్నారు.



# డిజిటల్ కార్డు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- ఆర్డీవో వేణుమాధవ్

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

డిజిటల్ కార్డు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో వేణుమాధవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టు కొరకు మండలంలోని నాగులపహాడ్ గ్రామాన్ని ఎంపిక చేయగా గురువారం సర్వేను ప్రారంభించారు. సర్వేను సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ పర్యవేక్షించారు. సర్వేలో భాగంగా కుటుంబంలో ఉన్న సభ్యులకు డిజిటల్ కార్డు కొరకు కుటుంబ సభ్యుల వివరాల నమోదు, కుటుంబ ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్, సూర్యాపేట తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు దివ్యభారతి, అఖిల్, సోమయ్య, సతీష్, నరేష్, గ్రామస్థులు ఏపూరి నగేష్, ఒగ్గు దేవయ్య, సోమయ్య, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్ నగర్:** పట్టణంలోని నాలుగో వార్డ్ లో పురపాలక సిబ్బంది రెవెన్యూ సిబ్బంది టీములుగా ఏర్పడి డిజిటల్ కార్డు పైలట్ సర్వేను ప్రారంభించారు కార్డు వినియోగదారుల వివరాలు సేకరించారు డిజిటల్ కార్డుల పై వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు తహసిల్దార్ నాగేందర్ మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు పురపాలక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మాల ప్రజాసంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా మధుబాబు

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

మాల ప్రజాసంఘాల జేఏసీ నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా నల్లగొండ పట్టణానికి చెందిన లకుమాల మధుబాబును మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మెన్, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గండమల్ల చెన్నయ్య, వైస్ చైర్మెన్ తాళ్లపల్లి రవి నియమించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం జిల్లా కార్యాలయంలో మాల ప్రజాసంఘాల జేఏసీ జిల్లా కమిటీని నియమించారు. జిల్లా కన్వీనర్‌గా లకుమాల మధుబాబు, కో కన్వీనర్లుగా చింతపల్లి బాలకృష్ణ, అంగరాజు స్వర్ణలత, నామ చక్రవర్తి తో పాటు పలువురిని ప్రకటించారు. ఈ సమావేశంలో మాల ప్రజాసంఘాల జేఏసీ వైస్ చైర్మెన్లు బేర బాలకిషన్, బూర్గుల వెంకటేశ్వర్లు, మేక వెంకన్న, గోపోజు రమేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొప్పని నగేష్, సప్పిడి సావిత్రి, యనమల్ల అనిల్, జిల్లా నాయకులు రొయ్య కిరణ్, దిండి ప్రసాద్, ముడుసు బిక్షం, రామాంజనేయులు, నాగటి సృజన్, జోసఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు లలిత, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దామల్ల విజయ ఉన్నారు.